# మాటలే ఈటెలు- చేతలు సొప్పబెండ్లు!

మొదటిపేజి తరువాయి

ఇందులో ఏది నిజమో! ఈటెల రాజేందరే చెప్పాలి. ఎంత బతిలాడినా మెగా కృష్ణారెడ్డి నాకు దోస్తు కాలేదన్నట్లు ఈటెల చెప్పే సెంటిమెంటు డైలాగులు జనం నమ్మడానికి సిద్ధంగా లేరు. ఇండ్లెందుకు కట్టలేదో అసలు ముచ్చట చెప్పకుండా సాకులు చెప్పి తప్పించుకుంటే జనం చీకొడతారన్న సంగతి ఈటెల మర్చిపోయిండా! మరి రాష్ట్రంలో అనేక చోట్ల డబుల్ బెడ్‌రూంలు పూర్తయిన సంగతి తెలిసిందే. హైదరాబాద్‌లో కొన్ని వేల ఇండ్లు పూర్తయిన విషయం ఈటెలకు తెలియందా? అక్కడ ఎవరు కట్టారు? మొదటిసారిగా రాష్ట్రంలో పూర్తయిన పాలేరు నియోజకవర్గ ఇండ్లు ఎవరు కట్టారు? వరంగల్‌లో పూర్తయిన ఇండ్లు ఎవరు కట్టారు? కామారెడ్డి నియోజకవర్గంలో ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను అత్యాధునిక హంగులు, సదుపాయాలతో విల్లాలను మరిపించేలా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఎలా కట్టించారు. ఎమ్మెల్యేలే అంత చొరవ తీసుకొని డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తే, మంత్రిగా ఆరున్నరేళ్లు పనిచేసిన ఈటెల ఇలాఖాలో కట్టింది ఒక్కటి కూడా గృహ ప్రవేశం చేసింది లేదు. ఇంకా సాకులు చెప్పడానికి మాటలెలా వస్తున్నాయని తెరాస నేతలు నిలదీస్తున్నారు.

## మొదలు పెట్టిన ఇండ్లు ముందట పడలేదు

నియోజకవర్గంలో కనీసం మొదలు పెట్టిన ఇండ్లన్న ముందట పడ్డయా! అంటే అదీ లేదని సాక్ష్యాత్తు ఈటెల రాజేందరే ప్రకటించారు. మరి మిగతా నియోజకవర్గాలలో కాంట్రాక్టర్లు ఎలా పూర్తిచేశారు. మూడు సార్లు మంత్రిగా ఆరు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఈటెలను నమ్మి కాంట్రాక్టర్ ఎందుకు కట్టలేదు. సరే 2001లోనే తాను కోటీశ్వరుడిని అన్న ఈటెల రాజేందర్, ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వస్తే, ప్రజలకు రూపాయి సొంత నిధులు ఖర్చు చేయడానికి ఎందుకు వెనకాడినట్లు? రాజకీయాల్లోకి వచ్చింది ప్రజా సేవ చేయడానికి అనుకున్నప్పుడు సేవ అంటే ఆస్థులు పెంచుకోవడమా? తనుకున్న వాటిని పంచడమా? ఎంతో మంది ప్రజా సేవ చేసిన వారు పేదలను ఆదుకునేందుకు ఆస్థులను హారతి కర్పూరం చేసిన వాళ్లున్నారు. అలా మొత్తం ఊడ్చిపెట్టమని ఎవరూ అనలేదు. డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తానని ఎన్నికల్లో పోటీ చేసి, తర్వాత ఈటెల మాట తప్పినట్లు కాదా? అదే సిద్ధిపేట, సిరిసిల్ల, గజ్వేల్‌లలో పూర్తి కావడానికి నాయకుల చిత్త శుద్ధికి నిదర్శనం కాదా? ఆస్థులమ్మైనా ఆత్మగౌరవం నిలుపుకునే క్రమంలో పేదల ఇండ్లకు కొంత సొమ్మిస్తే పూర్తయ్యేవి కదా? అక్కడ ఆత్మగౌరవం కనిపించలేదా? సేవా గుణం గుర్తుకురాలేదా? మాటలు కాదు, సాకులు అసలే కాదు కావాల్సింది.

## కామారెడ్డిలో ధగధగలాడుతున్న డబుల్ బెడ్‌రూంలు

నాయకుడు తల్చుకుంటే, ముఖ్యమంత్రి కేసిఆర్ చెప్పినట్లు వాక్‌శుద్ధి, చిత్తుశుద్ధి, లక్ష్య సిద్ధి వుంటే సాధించలేనిది ఏదీ లేదన్నట్లు, కామారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ గంప గోవర్ధన్ తన స్నేహితులైన బిల్డర్లతో కలిసి, వారి సామాజిక బాధ్యతను గుర్తుచేసి, వారి సొంత నిధులను వెచ్చించేలా ఒప్పించి, ఇండ్లు పూర్తి చేసి ఆదర్శంగా నిలిచారు. విల్లాలను తలపించేలా డబుల్ బెడ్‌రూంలను నిర్మించారు. మరి వందల ఎకరాలు, వేల కోట్ల వ్యాపారాలా ముచ్చట చెప్పే ఈటెల ఎందుకు పూర్తి చేయలేదు. తన చికెన్ వ్యాపారానికి పైసా నష్టమని తెలిసిన సందర్భం రాగానే అందరిచేత చికెన్ తిపించే ప్రచారం చేసుకునే తపనలో కనీసం పది శాతం వున్నా, ఈటెల ఇలాకాలో దుబుల్ బెడ్ రూంలు ఎప్పుడో పూర్తయ్యేవి.

## హరీష్‌రావుకు ఊరికే లక్ష మెజార్టీ రాలే

అధికారంలో వున్నా, ప్రతిపక్షంలో వున్నా, ఉద్యమ కారుడిగా నిత్యం బిజీగా వున్నా, నియోజకవర్గాన్ని కలలో కూడా నిర్లక్ష్యం చేయలేదు. ముఖ్యమంత్రి కేసిఆర్ తన చేతుల్లో పెట్టిన సిద్ధిపేటకు మరింత వన్నెలు అద్ది, తన పేరును నిలుపుకోవాలన్న తపన, తన చేతుల్లోపెట్టిన కేసిఆర్ పేరు మరింత పెంచాలన్న కసితో ఆనాటినుంచి పనిచేశారు. సిద్దిపేట రాత్రికి రాత్రి వెలుగులు నిండలేదు. దాని వెనక హరీష్‌రావు పదిహేనేళ్ల కఠోర కష్టం దాగివుంది. 2005 నుంచే హరీష్‌రావు తన తొలి అడుగులోనే సిద్దిపేటకు అభివృద్ధి బాటలు వేస్తూ వచ్చారు. ఎండాకాలంలో పశువులకు నీరు కోసం రహదారుల వెంట నీటి తొట్లు కట్టించాడు. పశుగ్రాసం స్వయంగా కొనుగోలు చేసి, రైతులకు అందించాడు. స్వయంగా తట్టలతో మట్టి ఎత్తి, గడ్డపారతో తొవ్వి, చెరువుల్లో పూడికలు తీశారు. ఎండాకాలంలో నడి ఎండలో పనులు చేశాడు. నియోజకవర్గంలో నాడే చెక్‌డ్యామ్‌లు అనేకం కట్టాడు. తన నీటి గోసతో కటకటలాడే తన నియోజకవర్గంలో నీటి జాడలు ఒడిసిపట్టి, జలకళల ఉట్టిపడేలా చేశారు. అంతే కాని మాటలు చెప్పి, కోతలు కోసి ఎన్నుకున్న ప్రజలు వంచించలేదు. నిత్యం నియోజకవర్గంలో వుండే నాయకుల్లో మొదటి స్ధానంలో వుండే మంత్రి హరీష్‌రావును సవాలు చేస్తే ఈటెల గెలవడం కాదు... తనకు తానుగా మరింత ఊబిలోకి దిగిపోవడమే అవుతుంది. ఇప్పుడంటే అభివృద్ధి కురదలేదు. నాడు వైఎస్ ఎంతో ప్రేమ చేసేవారని చెబుతున్నారు కదా! నాడు హరీష్‌రావు లాగా నియోకజవర్గాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదు. రాజేంద్రా...కేసిఆర్‌ను నమ్మకు అని చెప్పినా వినలేదని చెబుతున్న ఈటెల ఇప్పుడు కేసిఆర్‌ను నిందించడం సరైందేనా? తన పనుల కోసం, తన వ్యాపారాల కోసం అన్నీ అవసమయ్యాయి. అన్నీ ఉన్న ఫలంగా వచ్చి చేరాయి. కాని నియోజకవర్గ అభివృద్ధికి మాత్రం అడ్డొచ్చారా? చెప్పేవాళ్లకు లేకపోయినా, వినేవాళ్లకైనా వుండొద్దా అన్నట్లు వుంటుంది. ఇప్పటికైనా నిజం చెప్పడం ఈటెల అలవాటు చేసుకుంటే జనం కనీసం విశ్వసిస్తారు. లేకుంటే మాటలు కోటలుదాటించి, కాళ్లు తంగెళ్లు దాటని వైనాన్ని చీదరించుకుంటారు. ఎకరం అమ్మి ఓట్లు కొని గెలవాలనుకోవడం కాదు, నమ్మి ఓట్లేసిన ప్రజలకు సొంత నిధులతో డబుల్ బెడ్‌రూంలు ఇండ్లు పూర్తి చేయగలవా? అని జనం ప్రశ్నిస్తున్నారు.

# వైఎస్‌ఆర్‌టీపీకి భారీ ఎదురు దెబ్బ

మొదటిపేజి తరువాయి

ఒకరిద్దరు పార్టీకి రాజీనామా చేయగా.. తాజాగా కీలక నేత అయిన టువంటి ఇందిరాశోభన్ కూడా గుడ్ బై చెప్పడం ఆ పార్టీకి బిగ్ షాక్ అని చెప్పుకోవచ్చు. ఇంతకు మునుపే ఆమె రాజీనామా చేస్తారని వార్తలు వచ్చినప్పటికీ పెద్దగా ఆమె క్లారిటీ ఇచ్చుకోలేదు. ఎంపీ రేవంత్ రెడ్డికి టీపీసీసీ పదవి ఇచ్చిన తర్వాత ఆమె మళ్లీ కాంగ్రెస్ తీర్థమే పుచ్చుకుంటారని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. కాగా.. ఆమె పార్టీలో చేరినప్పట్నుంచి వైఎస్‌ఆర్‌టీపీ తరఫున పెట్టే మీటింగ్స్, సభలకు.. డిబేట్స్‌లో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. అంతేకాదు.. పార్టీ ఆవిర్భావం రోజున ఇందిరాశోభన్ స్పీచ్ కార్యకర్తల్లో ఎంతో ఉత్తేజాన్ని నింపింది. అయితే పార్టీలో చేరి పట్టుమని ఏడాది కూడా గడవక మునుపే ఇలా రాజీనామా చేసేయడం గమనార్హం.

## కీలక నిర్ణయం తీసుకున్నా..!

నా శ్రేయోభిలాషులకు, మీడియా మిత్రులకు నమస్కారం.. నన్ను ఆదరిస్తూ, అభిమానిస్తూ ప్రజాజీవితంలో ముందుకు నడిపిస్తున్న తెలంగాణ ప్రజలకు, మీడియా మిత్రులకు నా హృదయపూర్వక ధన్యవాదములు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం కలిసి కొట్లాడినం. తెలంగాణ ఆకాంక్షలు నెరవేరాలని కలలుగన్నం. వాటిని సాకారం చేసుకునేందుకు ప్రజలతో మమేకమైన నన్ను.. మీరంతా ఆశీర్వదిస్తూనే ఉన్నారు. అందుకు జీవితాంతం మీకు రుణపడి ఉంటాం. ఈ రోజు ఒక కీలక నిర్ణయం తీసుకున్నాను. అది మీరు కోరుకుంటున్నట్లుగానే షర్మిలక్క వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేశాను' అని ఆమె లేఖలో పేర్కొన్నారు. రాజీనామాకు కారణం ఏంటంటే.. అమరవీరుల ఆశయాల సాధన కోసం, అన్నదాతల జీవితాల్లో ఆనందం కోసం, యువతకు, నిరుద్యోగులకు న్యాయం కోసం, దళిత, బహుజనుల, సబ్బండ వర్గాల సాధికారత కోసం, మైనార్టీల బతుకు బాగుకోసం, గిరిజనుల జీవితాల్లో వెలుగుల కోసం, మహిళలకు సమాన వాటా కోసం, కొట్లాడుతూనే ఉన్నాను. నా బొందిలో ప్రాణం ఉన్నంత వరకు కొట్లాడుతూనే ఉంటా. అందుకు షర్మిలక్క వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీలో ఉండకూడదని.. అభిమానులు, శ్రేయోభిలాషులు, తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు నేను ఈ పార్టీకీ రాజీనామా చేశాను' అని కీలక నేత తన ప్రకటనలో వెల్లడించారు. భవిష్యత్తు కార్యాచరణను త్వరలో ప్రకటిస్తాను. ప్రజాజీవితంలోనే ఉంటా. జనం కోసమే కదులుతా. ప్రజల కోసమే అడుగులు వేస్తా. ఇదే ఆదరాభిమానాలను ఇక ముందు కూడా మీ నుంచి నాకు ఉంటాయని, నన్ను నడిపిస్తారని తెలంగాణ ప్రజలను కోరుకుంటున్నాను. ఇన్నాళ్లు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో నాకు సహకరించిన ప్రతీ నాయకుడికి, కార్యకర్తలకు పేరు పేరునా ధన్యవాదాములు' అని ఇందిరాశోభన్ ప్రకటనలో తెలిపారు.

# హైదరాబాద్‌లో ఆర్బిట్రేషన్ కేంద్రం నా స్వప్నం

మొదటిపేజి తరువాయి



ఘట్టం. హైదరాబాద్‌లో ఆర్బిట్రేషన్ కేంద్రం ఏర్పాటు నా స్వప్నం. దీని కోసం 3 నెలల క్రితం ప్రతిపాదన చేశాను. నా స్వప్నం సాకారానికి 3 నెలల్లోనే అడుగులు పడతాయని ఊహించలేదు. నా ప్రతిపాదనకు సీఎం సత్వరమే స్పందించారు. ఈ కేంద్రానికి అన్ని విధాలా సహకరిస్తామని అన్నారు. నా కల సాకారానికి కృషి చేస్తున్న కేసీఆర్, జస్టిస్ హిమా కోహ్లీకి కృతజ్ఞతలు' అని సీజేఐ అన్నారు. తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని పీవీ.. దేశంలో ఆర్థిక సంస్కరణలు తెచ్చారని, పీవీ హయాంలోనే ఆర్బిట్రేషన్ చట్టం రూపుదిద్దుకుందని జస్టిస్ ఎన్.వి. రమణ పేర్కొన్నారు.

# దేవాలయాల అభివృద్ధి కేసిఆర్ కృషే

మొదటిపేజి తరువాయి

భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం జరిగింది. ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేసిన త్రిదండి రామానుజ చిన జీయర్ స్వామికి మంత్రి తన్నీరు హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రఘునందన్ రావు స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. సమైక్య రాష్ట్రంలో పాలకులు దేవాలయానికి సంబంధించిన నిధులను ప్రభుత్వాలు, ప్రజా అవసరాలకు వాడుకునేవారని అన్నారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వమే దేవాలయాల నిర్మాణం, పునర్నిర్మాణం, జీర్ణ దేవాలయాల అభివృద్ధికి ఖర్చు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ కార్యక్రమం చేపట్టినా పూజాది కార్యక్రమాల తర్వాతే ప్రారంభిస్తారని పేర్కొన్నారు. తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు, జలాశయాలకు సైతం దేవుళ్ళ పేర్లను పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. దేవుడి ఆశీస్సులు, రాష్ట్ర ముఖ్యమంత్రి ధృఢ సంకల్పంతోనే 2020-21 సంవత్సరంలో దేశంలోనే తెలంగాణ అత్యధిక వరి పండించిన రాష్ట్రంగా రికార్డ్ సృష్టించిందన్నారు. తద్వారా దేశానికే ధాన్యపు భాండాగారంగా నిలిచిందన్నారు. దేవుడి ఆశీస్సులతో తెలంగాణ అన్ని రంగాలలో ప్రగతి పథంలో పయనిస్తుందని తెలిపారు. తలసరి ఆదాయంలో దేశంలో రెండు, మూడో స్థానంలో నిలిచిందన్నారు. దక్షిణ భారతదేశంలో తలసరి ఆదాయంలో తెలంగాణ నెం.1గా నిలబడిందన్నారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో తలసరి ఆదాయంలో చివరి స్థానంలో ఉన్న మనం ఒక్కో సంవత్సరం ఒక్కో రాష్ట్రాన్ని దాటుకుంటూ ఇప్పుడు శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు, సీఎం దీర్ఘ దృష్టితో జీఎస్‌డిపి, తలసరి ఆదాయంలో ముందు నిలిచామన్నారు. దేశానికే దిక్సూచి, ఆదర్శంగా తెలంగాణ నిలవడం మనందరికీ గర్వకారణం అన్నారు. 2009 లో దుబ్బాకలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం చేపట్టిన నాడు దుబ్బాక ప్రాంతం కరువు కాటకాలు, ఆకలి కేకలు, వలసలు, ఆత్మహత్యలకు నిలయంగా ఉండేదన్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా పచ్చని పొలాలతో కనిపిస్తోందని పేర్కొన్నారు. గోదావరి జలాలలో దుబ్బాక అభివృద్ధి చెందుతుందన్నారు. దుబ్బాక లో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అద్భుతంగా వచ్చిందని అన్నారు. దేవాలయం నిర్మాణానికి ప్రభుత్వ పరంగా రూ.4 కోట్ల 25 లక్షలు ఇవ్వగా సీఎం కేసీఆర్ వ్యక్తిగతంగా కోటి రూపాయలు అందజేసినట్లు మంత్రి తెలిపారు.

# ఆధిపత్యం కొంతకాలమే

మొదటిపేజి తరువాయి

కున్న విషయాన్ని ప్రధాని మోదీ గుర్తుచేశారు. అయితే, ఆఫ్గనిస్థాన్‌లో తాలిబన్లు మళ్లీ అరాచకం మొదలు పెట్టారని వస్తోన్న వార్తల నేపథ్యంలో విధ్వంసక శక్తులపై ప్రధాని మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. ఇదిలాఉంటే, అఫ్గానిస్థాన్‌లో తాలిబన్లు మళ్లీ అరాచకం మొదలు పెట్టినట్లు అంతర్జాతీయ వార్తా సంస్థలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా తమకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోన్న వారిపై కాల్పులకు తెగబడుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా మహిళలు స్వేచ్ఛగా బయటకు వచ్చి..వారి విధులు నిర్వర్తించకుండా అడ్డుపడుతున్నారనే నివేదికలు వస్తున్నాయి. ఇలా అఫ్గాన్ ప్రజలపై తాలిబన్ల అరాచకాలు మళ్లీ మొదలైనట్లు వస్తోన్న వార్తలపై ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా అక్కడ అఫ్గాన్‌లో ఆకలి కేకలు తప్పవని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. కనీసం కోటి మందికిపైగా ఆకలి బాధను ఎదుర్కొంటారని అంచనావేసింది.

# రాష్ట్రంలో 359 పాజిటివ్ కేసులు

మొదటిపేజి తరువాయి

**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలో కరోనా ఉధృతి తగ్గింది. రాష్ట్రంలో ఇవాళ కొత్తగా 359 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. వైరస్ బారినపడిన వారిలో 494 మంది కోలుకున్నారు. మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలో మొత్తం కొవిడ్ పాజిటివ్ కేసులు 6,54,394కు పెరిగాయి. వీరిలో ఇవాళ్టివరకు 6,43,812 మంది కోలుకున్నారు. మరో 6,728 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రంలో మొత్తం మరణాలు 3,854కు పెరిగాయి. ఇవాళ 73,899 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు చేసినట్లు వైద్య ఆరోగ్యశాఖ వెల్లడించింది.

# పచ్చదనానికి విశ్వవేదికగా తెలంగాణ

మొదటిపేజి తరువాయి

కొండలు, గుట్టల ప్రాంతాల్లో వెదజల్లారు. పచ్చదనం అభివృద్ధికి పాటుపడుతున్న పాలమూరు జిల్లా మహిళా సంఘాల కృషిని సీఎం అభినందించారు. ప్రాజెక్టుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సాగునీటితో ఎటు చూసినా పచ్చని పంటలతో పాలమూరు జిల్లా కనువిందు చేస్తోందని కేసీఆర్ అన్నారు. బీడు భూములు, రాళ్ల గుట్టలకే పరిమితమైన పాలమూరు పచ్చదనంతో తన రూపురేఖలు మార్చుకుని అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోవడం సంతోషకరమని సీఎం అన్నారు.

# సొమ్ము మోడీది..సోకు కేసీఆర్‌ది

మొదటిపేజి తరువాయి

చేశామని, ఎన్నో ఆశలు, ఆకాంక్షల కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పరచుకున్నమనీ,అలాంటి తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ఉద్యమ సమయంలో తెలంగాణ ధనిక రాష్ట్రంగా ప్రకటించిన కేసీఆర్ తన పాలనలో లక్షలాది కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని చీకట్లోకి ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రానంతరం స్వయం ప్రతిపత్తి రాష్ట్రంగా కొనసాగిన కాశ్మీర్ను మోడీ హయాంలో లో ప్రత్యేక చట్టం తెచ్చి దేశంలోని అన్ని రాష్ట్రాలతో సమానంగా అవకాశాలు కల్పించిన ఘనత మోడీకి దక్కిందన్నారు. గత ఏడు సంవత్సరాలుగా అవినీతి, ఆశ్రిత పక్షపాతానికి లోనుకాకుండా మోడీ పాలన చేస్తుంటే తెలంగాణలో కేసీఆర్ మాత్రం తాను తన కుటుంబం మాత్రమే బాగుండాలని లక్ష్యంతో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అందరి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా పాలన చేస్తున్నాడు అని విమర్శించారు. కేంద్రం నుండి రాష్ట్రానికి వేల కోట్ల రూపాయలు నిధులు వస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని, అనేక సంక్షేమ పథకాలకు కేంద్రం నిధులు ఇస్తుండగా, తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఆ నిధులను రాష్ట్ర ఇస్తున్నట్లుగా సొమ్మొకడిది సోకొకడిధి అనే విధంగా వ్యవహరిస్తుందని ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలు, రైతులకు, పొదుపు సంఘాలకు కోట్లాది రూపాయలు నిధులను కేంద్రం సమకూరుస్తుందని, అంతేకాకుండా ఉపాధి హామీ పథకానికి ఇస్తున్న నిధులు కూడా కేంద్రం నుండి వస్తున్నాయని తెలిపారు. ఆయుష్మాన్ భవ పథకం కెసిఆర్ అడ్డుకొని కరోనా కష్ట కాలంలో తెలంగాణ ప్రజలను ఇబ్బందులకు గురి చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్న కరోనా కట్టడి విషయంలో మోడీ ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగానే దేశంలో మరణాల రేటు బాగా తగ్గిందని, కరోనామహమ్మారి ఇంకా తగ్గలేదని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. కరోనా నియంత్రణలో భాగంగా భారతదేశం రెండు వ్యాక్సిన్లు తయారు చేస్తుందని ప్రపంచానికి అగ్రరాజ్యాలకు దీటుగా కేంద్రం ఆరోగ్య రక్షణ చర్యలు చేపడుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగులకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉందని, తెలంగాణ ప్రజలు మరోసారి ఆత్మ గౌరవం కోసం పోరాటాలు చేయాలని అన్నారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్ కు సంఘీభావం తెలిపేందుకు తాను కమలాపూర్ వచ్చానని ఈటల రాజేందర్ కు కేసీఆర్ చేసిన అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఈటల రాజేందర్ భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అవినీతి అక్రమాలతో రాష్ట్రాన్ని పాలిస్తున్న కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుటుంబ ఓటమికి ప్రస్తుతం జరగనున్న హుజురాబాద్ ఎన్నిక నాంది కావాలని కోరారు. ఈ ఎన్నికల్లో ఈటల రాజేందర్ ను గెలిపించి రాబోయే 2023 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం లో కాషాయపు జెండా ఎగిరేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# 2024 ఎన్నికలే లక్ష్యం

మొదటిపేజి తరువాయి

**ఢిల్లీ,నేటిధాత్రి:** వచ్చే సార్వత్రిక ఎన్నికలే మనందరి లక్ష్యం కావాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ విపక్ష పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. అందుకోసం ప్రణాళికా బద్ధంగా పనిచేయాలన్నారు. ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షాలను కూడగట్టే ఉద్దేశంతో 19 రాజకీయ పార్టీల నేతలతో శుక్రవారం సోనియా వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. శరద్ పవార్, మమతా బెనర్జీ, ఉద్ధవ్ ఠాక్రే, స్టాలిన్ వంటి కీలక నేతలు ఈ భేటీలో పాల్గొన్నారు. టీఎంసీ, ఎన్సీపీ, డీఎంకే, శివసేన, జేఎంఎం, సీపీఐ, సీపీఎం, ఎన్సీ, ఆర్జేడీ, ఏఐయూడీఎఫ్, వీసీకే, లోక్‌తాంత్రిక్ జనతాదళ్, జేడీఎస్, ఆర్ఎల్డీ, ఆర్ఎస్పీ, కేరళ కాంగ్రెస్ (మణి), పీడీపీ ఈ సమావేశంలో పాల్గొన్నాయి. ఆమ్ ఆద్మీ, బీఎస్పీ, ఎస్పీ ఈ సమావేశానికి దూరంగా ఉన్నాయి. ఈ సందర్భంగా సోనియా గాంధీ మాట్లాడుతూ.. మనందరి లక్ష్యం 2024 ఎన్నికలు కావాలని విపక్షాలకు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమ విలువలు.. రాజ్యాంగ సూత్రాలు, నియమాల పట్ల విశ్వాసం ఉంచే ప్రభుత్వాన్ని దేశానికి అందించాలన్న లక్ష్యంతో పనిచేయాలన్నారు. ఒక విధంగా ఇది సవాల్‌తో కూడుకున్నదే అని అన్నారు. ప్రత్యామ్నాయం లేని స్థితిలో కలిసి పనిచేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని చెప్పారు. దేశం కోసం ఒకే వేదికపైకి రావాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. భారత 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవ వేళ వ్యక్తిగతంగా, సమష్టిగా పునః పరిశీలనకు ఇదే సరైన సమయం అని చెప్పారు. కొవిడ్ వ్యాక్సినేషన్, ప్రజలకు ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ, వ్యవసాయ చట్టాల వంటి అంశాలపై ఉమ్మడిగా ప్రధానికి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అలాగే, ఓబీసీ బిల్లు విషయంలో అన్ని పార్టీలు ఒక్కటి తాటిపైకి వచ్చినట్లుగానే పార్లమెంట్ వెలుపల కూడా అదే స్ఫూర్తిని కొనసాగించాలని సోనియా పిలుపునిచ్చారు.

# ఈజీఎస్ రికార్డుల పరిశీలన



**కొడకండ్ల (జనగామ) నేటిధాత్రి:** వారం రోజుల్లో నేషనల్ టీం పర్యటన దృష్ట్యా జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, ఉపాధిహామీ లో జరిగిన పనులకు సంబంధించిన 7రకాల రిజిస్టర్స్, జరిగిన పనులకు నేమ్ బోర్డ్స్, వర్క్ ఐడి వారిగా కేస్ ఫైల్స్ కరెక్ట్ గా ఉన్నాయా లేదా, చేసిన రికార్డ్స్ కరెక్ట్ చేశారా లేదా అని ఈరోజు కొడకండ్ల, హాక్య తండా, గుమ్ములబండ తండా, రేగుల , రేగుల తండా, రంగాపురం, నరసింగాపురం, గ్రామాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి హరి ప్రసాద్, ఏపీవో కుమారస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## : డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అధ్యక్షులు



**హనుమకొండ,నేటిధాత్రి:** జిల్లాలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ దొమ్మటి సాంబయ్య కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్ సి డిపార్ట్మెంట్ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, ఉపాధ్యక్షులు తాళ్ల పెల్లి సుధాకర్, జిల్లా నాయకులు ఆరూరి సాంబయ్య, మేకల ఉపేందర్, మేకల రవీందర్, కొమ్ముల హరీష్ , చిట్యాల మాజీ జెడ్పిటిసి సమ్మయ్య తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

# మొహారం వేడుకలో పాల్గొన్న ఎంపి కవిత



మహబూబాబాద్, నేటిధాత్రి: మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో పార్లమెంట్ సభ్యురాలు మాలోత్‌కవిత మొహర్రం వేడుకలల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా,పర్కాల శ్రీనివాస్ రెడ్డి,రవిష్,నల్లని నవీన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఊరుగొండలో మోహర్రం వేడుకలు



**దామెర,నేటిధాత్రి:** త్యాగాలకు ప్రతీక అయిన మోహర్రం పండుగను ఊరుగొండ లో భక్తీ శ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకున్నారు.. మహమ్మద్ ప్రవక్త మనువలు అయిన హసన్, హుస్సేన్ కర్బలలో ప్రాణత్యాగం చేసిన సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి వీరమరణానికి గుర్తుగా పీరీలను ఇంటింటికి తిప్పుకుంటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎం.పి.పి. జాకిర్ అలి,సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి,తాజొద్దీన్,అజంఖాన్,జహీర్,కరీం,మదార్, చోట,ఖైరత్, ముజీబ్ ,ఖాలీద్, అఫ్రోజ్,రషీద్,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
# జిల్లాల అనుబంధం
శనివారం 21-08-2021

## జన ఆశీర్వాద యాత్రకి తరలిన భాజపా శ్రేణులు

**పాలకుర్తి ,(జనగామ)నేటిధాత్రి:** జనగామలో జరిగే కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి జన ఆశీర్వాద సభకి మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ అద్వర్యం భాజపా శ్రేణులు పెద్ద సంఖ్యలో బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ కిషన్ రెడ్డి గారి 2 రోజుల యాత్ర లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని రాష్ట్రంలో ప్రజల నుండి భాజపాకి వస్తున్న అపురూప స్పందనని చూసి తెరాస ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ కి భయం పట్టుకుంది అని రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో కూడా భాజపా అధికారం దిశగా పనిచేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మారం రవికుమార్,కడుదుల నిరంజన్ మండల ఉపాధ్యక్షులు ఐర్నేని రాము,మామిడ్ల వెంకన్న, పట్టణ అధ్యక్షుడు దుంపల సంపత్ ,,దళిత మోర్చా మండల అధ్యక్షుడు బొంకురి శ్రీకాంత్, కిసా మోర్చా మండల అధ్యక్షుడు కాదురు మహేందర్, యువ మోర్చా జిల్లా నాయకులు పెండ్లి మహేందర్, యువ మోర్చా మండల అధ్యక్షుడు పూజారి మహేష్,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు పెనుగొండ సోమేశ్వర్, గిరిజన మోర్చా అధ్యక్షుడు లావుడ్యా అనిల్,నాయకులు బొమ్మిశెట్టి అశోక్,వరుణ్,సంతోష్,శంకర్,తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ సేవలు దేశానికి దిక్సూచి

- దేశానికి ఆరవ ప్రధానిగా ఎనలేని సేవలు
- దేశాభివృద్ధిలో తల్లిని మించిన తనయుడిగా పేరు ప్రతిష్టలు
- కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి

పాలకుర్తి:(జనగామ)నేటిధాత్రి, బడుగు బలహీన వర్గాల ఆశా కిరణంగా రాజీవ్ గాంధీ ఓ ప్రముఖ శక్తివంతమైన కుటుంబం నుండి మిసైల్ గా దూసుకువచ్చిన భారతదేశ ఆరవ ప్రధాని రాజీవ్ గాంధీ అందించిన సేవలు దేశానికి దిక్సూచిలా పనిచేస్తున్నాయని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి కొనియాడారు. శుక్రవారం పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి న అనంతరం పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయంలో రాజీవ్ గాంధీ 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ భారత దేశ అభివృద్ధిలో గాంధీ కుంటుంబానిదే పెద్ద మొత్తంగా ఉందని అన్నారు. తాత వద్ద రాజకీయ ఆశీర్వాదం తీసుకుని తల్లి వద్ద రాజకీయ పాఠాలు నేర్చుకుని అతి చిన్న వయస్సులో ప్రధానిగా నియామకమైన ఏకైక మిసైల్ గా ఎనలేని సేవలందించాడని కొనియాడారు. 1984 నుండి 1989 వరకు ప్రధానిగా భారతదేశంలోబడుగు బలహీన వార్గాల ప్రజలకోసం ఆహర్నిషలు కష్టపడ్డ ఏకైక ప్రధాని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు చిలువేరు కృష్ణమూర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామి బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఐలేష్ యాదవ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు జలగం కుమార్ జనగామ జిల్లా సెక్రెటరీ మాజీ ఎంపీపీ గడ్డం యాకస్వామి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధిక్ నగర్ సమస్యలను పరిష్కరించాలని
# కార్పొరేటర్ హమీద్ పటేల్‌కు వినతి

శేరిలింగంపల్లి,నేటిధాత్రి : కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిఖ్ నగర్ బస్తీ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం కార్పొరేటర్ హమీద్ పటేల్ ను శ్రీ శ్రీ సంక్షేమ సంఘం బస్తీ వాసులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా సిద్ధిఖ్ నగర్ బస్తీ యొక్క డ్రైనేజీ అవుట్ లెట్ సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు. అలాగే బస్తీ స్మశాన వాటిక యొక్క సమస్యలు పరిష్కరించి, త్వరితగతిన అభివృద్ధి చర్యలు చేపట్టాలని కోరటం జరిగింది. స్మశాన వాటిక మధ్యలో పాత డ్రైనేజీ లైను ఉందని, అది పూర్తిగా పాడవ్వటం వల్ల మురుగు నీరు స్మశాన వాటిక పరిసరాలలోకి చేరటంతో, దహన సంస్కారం చేసే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్పొరేటర్ కు తెలిపారు. ఆదేవిందంగా సిద్ధిఖ్ నగర్ బస్తీలో మిగిలి ఉన్న అంతర్గత రోడ్లను పూర్తి చెయ్యాలని, కొన్ని చోట్ల నెలకొన్న వీధి దీపాల సమస్యలపై దృష్టిసారించి పరిష్కరించాలని కోరారు. సిద్ధిఖ్ నగర్ బస్తీలో మిగిలి ఉన్న అంతర్గత రోడ్లను పూర్తి చెయ్యాలని, కొన్ని చోట్ల నెలకొన్న వీధి దీపాల సమస్యలపై దృష్టిసారించి పరిష్కరించాలని కోరారు. బస్తీలో పేద, మధ్య తరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని, ఇంట్లో వేడుకలు, బస్తీ యొక్క ముఖ్య కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకోవటానికి సరైన వేదిక లేక ఇబ్బందులను ఎదుర్కోవటం జరుగుతున్నదని కావున బస్తీలోని ప్రభుత్వ స్థలంలో ఫంక్షన్ హాలు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో స్పందించిన కార్పొరేటర్ హమీద్ పటేల్ సిద్ధిక్ నగర్ లోని ప్రతి సమస్యను పరిష్కారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్పొరేటర్ ను కలిసిన వారిలో బస్తి అధ్యక్షులు బసవరాజు, జనరల్ సెక్రటరీ మహేష్, నందు, బల్లు, లక్ష్మి భాయి,రాము,యాదయ్య గౌడ్,గోపాల్ గౌడ్,మణెమ్మ,పలువురు బస్తీ నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ వ్యాధి పరీక్షలు

**పాలకుర్తి :(జనగామ)నేటిధాత్రి:** లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో ఉచితంగా మధుమేహవ్యాధి, డయాబెటిక్ నిర్ధారణ పరీక్షలు రాజీవ్ చౌరస్తా లో నిర్వహించారు. లయన్స్ క్లబ్ 320 ఎఫ్ జిల్లా మాజీ గవర్నర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లయన్ డాక్టర్ డి. లవకుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరిచుకొని ఈ క్యాంపు నిర్వహించారు. సుమారు 120మంది కి పరీక్షలు నిర్వహించి డాక్టర్ మంద బుచ్చిరెడ్డి, డాక్టర్ చిదురాల మహేందర్ ఆధ్వర్యంలో తగు సలహాలు, సూచనలు చేశారు. క్లబ్ అధ్యక్షులు లయన్ బజ్జురి వేణుగోపాల్ చేతుల మీదిగా మాస్కులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ రాపాక విజయ్, రాపాక రమేష్,కార్యదర్శి దేవసాని కృపాకర్, క్లబ్ సీనియర్ నాయకులు పన్నీరు సారంగపణి, వర్రె వెంకన్న తాళ్లపల్లి ఉప్పలయ్య,నాగమల్ల సోమేశ్వర్,గజ్జి సంతోష్ కుమార్, శ్యామ్, ల్యాబ్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

- ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రీడలు ప్రారంభం
- నాయిని రాజేందర్ రెడ్డి,ఇనగాల వెంకట్రాం రెడ్డి

**గీసుకొండ,నేటిధాత్రి:** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 77వ జయంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆద్వర్యములో ఇనగాల చారిటబుల్ ట్రస్టు సమాక్షంలో గీసుకొండ మండలం గ్రేటర్ వరంగల్ 15 వ డివిజన్ గొర్రెకుంట గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి,పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రాం రెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంజునాథ గ్రౌండ్ లో క్రీడలను 6 కబడ్డీ జట్లు , 2 ఫుట్ బాల్ జట్లతో పోటీలను నాయిని రాజేందర్ రెడ్డి,ఇనగాల వెంకట్రాం రెడ్డి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు కొండేటి కొమురా రెడ్డి, వరంగల్ రూరల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, పరకాల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జి గుండాల క్రాంతి, 15వ డివిజన్ కాంటెస్ట్ స్టేడ్ కార్పొరేటర్ అభ్యర్థి ఎలాగొండ ప్రవీన్, గొర్రెకుంట అధ్యక్షులు ల్యాదేల్ల సంపత్, యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్ యాదవ్, ప్రకాష్ రెడ్డి,ముఖ్య నాయకులు,యువకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.



# రైతుల ప్రభుత్వం టిఆర్ఎస్

### నూతన గోదాముల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పెద్ది

**నెక్కొండ,నేటిధాత్రి:** నర్సంపేట నియోజకవర్గం రైతాంగం పండించిన ధాన్యం నిల్వ చేయుట దశాబ్దాల కాలంగా నెలకొని ఉన్న సమస్యలకు స్వస్తి చెప్పి 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల అధునాతనమైన శాస్త్ర, సాంకేతికతో కూడిన గోదాముల నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగింది. అందులో భాగంగా నెక్కొండ మండలంలోని పెద్ద కోరొపోల్ గ్రామంలో 8 కోట్లు రూపాయలతో 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల నూతన గోదాముకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులు అందుబాటులోకి రావడం వల్ల రెండు పంటల విధానం అనేది వచ్చిందిని పంటకు సరిపడా నీళ్లు వచ్చేసరికి దిగుబడి కూడా ఎక్కువగా పెరిగియని ఆరుగాలం కష్టపడి నియోజకవర్గ రైతులు పండించిన వంట విలువ ప్రశ్నార్థకంగా మారడం పెద్ద సమస్యగా ఉండేద దశాబ్దాలుగా ఏలిన పాలకులకు రాని ఆలోచన రైతుల సమస్యలను పట్టించుకోని నిర్లక్ష్యం పరిస్థితుల నుండి గెలిచిన అనతికాలంలోనే ధాన్యం నిల్వ దీర్ఘకాల సమస్యలు నిర్మాణం ద్వారా రైతులకు భరోసా నివ్వడం సంతోషదాయకం పండించిన పంటను కొనుగోలు చేసి కష్టకాలంలో కూడా రైతులకు ఎక్కడ నష్టం జరగకుండా సాగునీటి ప్రాజెక్టులు రైతుబంధు, రైతు బీమా పథకాలతో రైతు ఆర్థిక పరిపుష్టి సాధించే దిశగా వ్యవసాయమే ప్రధాన కారణంగా రైతు పక్షాన నిలబడి అన్ని విధాలుగా ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని వ్యవసాయం ప్రధాన వృత్తిగా నర్సంపేట రైతాంగం ప్రాజెక్టు ద్వారా పంట దిగుబడి మరింత పెరిగి ఉత్సాహంగా సంతరించుకుంటున్న తరుణంలో నిర్మాణం ద్వారా సమస్య పూర్తిగా నియోజకవర్గ రైతుల సమస్యలను దగ్గర నుండి చూసి వాటి పరిష్కార దిశగా ఎంతో మేధోమదనంతో అనేక మంది సలహాలు సూచనలతో ప్రభుత్వ సహకారంతో ముఖ్యంగా స్టేట్ వేర్హౌస్ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయించుట కొరకు చేసిన కృషికి ఫలితంగా నేడు అధునాతన గోదాముల నిర్మాణం త్వరలో పూర్తి కానున్నాయని నియోజకవర్గంలో రైతులు పండించిన రెండు కాలాల నిల్వకు పూర్తి స్థాయిలో అధిక సామర్థ్యం గల గోదాములు త్వరలో అందుబాటులోకి రానున్న సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు అనికరోనా వెంటాడుతున్న సమయంలో ఏ మాత్రం తగ్గకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లి,నీళ్లు తీసుకువచ్చాము కాబట్టి, పంట దిగుబడి పెరిగింది కాబట్టి పెరిగిన దిగుబడిని ఎలా నిలువచేసుకోవాలో ముందే ఆలోచించాము కాబట్టి సకాలంలో గోదాంల మంజూరు సాధ్యం అయ్యిందిని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో పవన్ కుమార్ ఆర్, ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ రామ స్వామి నాయక్, ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, జడ్పిటిసి సరోజ హరికిషన్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సూరయ్య, నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, వైస్ ఎంపీపీ పుండరీకం, గ్రామ సర్పంచ్ మహబూబ్ పాషా, రైతు సమన్వయ సమితి బాద్యులు , పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు, మండల నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజీవ్ గాంధీ

**కొడకండ్ల:(జనగామ)నేటిధాత్రి:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ 76 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ1984 నుండి 1989 వరకు ప్రధానిగా భారతదేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి వారి ఆశాజ్యోతిగా నిలిచిన ఏకైక ప్రధాని రాజీవ్ గాంధీ అని కొనియాడారు. భారతదేశ అభివృద్ధిలో రాజీవ్ గాంధీ పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ఆయన తీసుకువచ్చిన పలు సంస్కరణలు దేశానికి దిక్సూచి లా పనిచేస్తున్నాయని తెలిపారు. అతి చిన్న వయసులో ప్రధానిగా ఎన్నికై దేశ ప్రజలకు ఎనలేని సేవలు అందించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి సోమనరసయ్య, పట్టణ అధ్యక్షుడు మసురం రవిందర్, ప్రధానకార్యదర్శి పసునూరి రాజు,పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దరావత్ రాజేష్ నాయక్, పి.ఏ. సి. ఎస్. డైరెక్టర్ వీరదాసు శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు ధర్మరపు భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కప్పల రంగయ్య,దోర్ణం సోమయ్య, ఉపేందర్, గర్లపాటి జగన్మోహనరెడ్డి, నరసింగాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లబోజు రమేష్, తులసి. సోమరాములు, భూక్య రవిందర్ ,చింతల రవిందర్,అలకుంట్ల వెంకటయ్య, అందే యకయ్య,కడారి శివారములు,నాయిని కనకయ్య, వనం ఉప్పలయ్య,బత్తుల వెంకన్న,మార్గం రవీందర్,టీ. భిక్షం,ఉప్పల వెంకటయ్య, జంపాల శ్రీను,గిర్ని తండా గ్రామ కమిటీ నాయకులు. ధారవత్ సుదీర్ నాయక్ ,రామన్నగూడెం గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు కునుసొత్తు విజయ్ నాయక్,ఎన్. ఎస్. యు. ఐ. మండల నాయకులు మార్గం వంశీకృష్ణ, కునుసొత్తు. నరేందర్ తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర స్థాయిలో వరంగల్ జిల్లా ఖ్యాతిని చాటాలి

### :కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్

**కాజీపేట, నేటిధాత్రి:** సిద్దిపేటలో ఈ నెల 29 నుంచి 31వరకు జరుగు రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఖో ఖో క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చి రాష్ట్ర స్థాయిలో వరంగల్ జిల్లా ఖ్యాతిని చాటాలని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ అన్నారు. జనగామ డీసీసీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే బాల బాలికల ఎంపిక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో సంభాషించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కావాల్సిన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. క్రీడాకారులకు వారంరోజుల పాటు తన సొంత ఖర్చులతో సోమిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి మంచి పోషకాలతో కూడిన ఆహారం, వసతి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, కాంటెస్ట్ కార్పొరేటర్ సందేల విజయ్, వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం ప్రధాన కార్యదర్శి పి.శ్యాంప్రసాద్, కత్తి కుమారస్వామి, సత్యవరం మధుకర్, కైలాష్ యాదవ్, శ్యామల పవన్ కుమార్, కొమ్మలు, రాజరపు రమేష్, మనుపాటి రమణ, రాంబాబు, జి.సదానందం, జి.నారాయణ, ఎస్.కుమారస్వామి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ రోడ్లను పట్టించుకోని మున్సిపల్ చైర్మన్, కమిషనర్

**నర్సంపేట, నేటిధాత్రి :** పట్టణంలోని ప్రధాన రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారాయని చిన్న వర్షం పడ్డా చెరువును తలపిస్తూ కనిపిస్తున్న తరుణంలో మున్సిపల్ చైర్మన్ , మున్సిపల్ కమిషనర్ లు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పెండేం రామానంద్ ఆరోపించారు. పట్టణంలోని గెస్ట్ హౌస్ నుండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కి వెళ్లే మహబూబాద్ బైపాస్ రోడ్లో నీళ్లు నిలిచిన ప్రాంతాలను కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ కమిటీ అధ్యక్షులు పెండెం రామానంద్ మాట్లాడుతూ గెస్ట్ హౌస్ నుండి రోడ్డు ఇరువైపులా చెరువును తలపించే విధంగా నీరు నిలిచి వచ్చే పోయే ప్రజలపైన వాహనాల రాకపోకలతో మురుగునీరు చిల్లి పడుతున్న అన్నారు. నర్సంపేట మున్సిపల్ కమిషనర్ , చైర్ పర్సన్ కానీ ఎలాంటి బాధ్యత కుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మున్సిపాలిటీ కమిషనర్ దృష్టికి జిల్లా కలెక్టర్ గారి దృష్టికి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి కౌన్సిల్ సమావేశం సందర్భంగా తీసుకు వెళ్లినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వెళ్లే దారిలో ఉన్నప్పటికీ తరచూ వెళ్లే ఎమ్మెల్యే ఈ చెరువులు కనిపించడం లేదా అని,ఇంటి ముందు రోడ్డుపై చెరువుల నిలిచి ఉన్న మురికి నీరు పోవడానికి దారి చూపని నర్సంపేట ఎమ్మెల్యే హుజురాబాద్ నియోజకవర్గం నాదే నేనే దత్తత తీసుకున్నాను అనడం విచిత్రంగా ఉందని ఆరోపించారు. రోడ్డు ఇరు వైపులా ఎక్టెన్షన్ రోడ్డు పనులు జరుగుతున్నప్పుడు స్వయంగా ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాంట్రాక్టర్లకు అండగా ఉండడం బాధాకరమని అన్నారు. నియోజకవర్గాలు వదిలిపెట్టి క్యాంపు కార్యాలయానికి వెళ్లే దారిలోని మురుగు నీరు నిలిచిన నీటిని తొలగించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, బత్తిని రాజేందర్, సీనియర్ నాయకులు కాట ప్రభాకర్, ఓర్సు తిరుపతి, ములుకల సాంబయ్య, మెర్గు సాంబయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్, నాయకులు కాట రఘు, అలకుంట నాగులు, కొల్లూరి మధుకర్, శ్రీరామోజ్ మురళీ ,ఓర్సు సాంబయ్య, దండెం రతన్ కుమార్, అడ్డగట్ల రాజేందర్ ,బీరం భాస్కర్ రెడ్డి, వేల్పుల క్రిష్ణ, బత్తిని వీరమల్లు, దుడేలా సాంబయ్య, ఓర్సు శ్రీనివాస్,బాబా,ములుకల మనీష్, గద్ద అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



నేటిధాత్రి
Page : 4
21-08-2021 శనివారం

# జగదీష్ జన్మదిన వేడుకలు



కొత్తగూడ, నేటి ధాత్రి.ఈరోజు కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ ఆలయంలో తెరాస ములుగు నియోజకవర్గ ఇంచార్జి కుసుమ జగదీశ్ జన్మదిన వేడుకలను శుక్రవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉమ్మడి జిల్లా ఓడి సి ఎం ఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలలో భాగంగా ముసలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేశారు .ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లా ను అభివృద్ధి పథంలో లో నడిపిస్తున్న యువ నాయకుడు జగదీష్ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షులు కోమ్మనబోయిన వేణు యాదవ్ అధికార ప్రతినిధి జవహర్లాల్ నెహ్రూ నాయక్, ఎస్సి సెల్ అధ్యక్షులు పసుల గట్టయ్య, సీనియర్ నాయకులుమాలోత్ నంద నాయక్, ఉక్మెంగుల బాలకొమురు, హాలవత్ సురేష్, భానోత్ వీరన్న, అజ్మీర రవి, నక్క సాంబయ్య, అజ్మీర రమేష్, సునారి మోహన్ రావు,కండ్ల జితేందర్, దూడిమెట్లలింగయ్య, పిడిబోయిన వీరస్వామి,సిరిగిరి సురేష్, పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘం మండల కమిటీ ఎన్నిక



నేటిధాత్రి మొగుళ్లపల్లి మండల కేంద్రం లో అంబేద్కర్ యువజన సంఘం సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య మరియు జిల్లా అధ్యక్షులు పుల్ల ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను గ్రామాల్లో తీసుకువెళ్లి యువకులను చైతన్యవంతం చేసి అంబేద్కర్ ఆశయ సాధన కోసం పని చేయాలని ఈ సందర్భంగా తెలిపారు అంబేద్కర్ సంఘం మండల కమిటీ వేయడం జరిగింది అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ గా బండారు రామస్వామి కో కన్వీనర్ గా కల్లెపెల్లి సాంబయ్య మేకల శ్రీకాంత్ రేణుకుంట్ల రమాకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మంగళపల్లి శ్రీనివాస్ సారంగపాణి రవీందర్ రేణుకుంట్ల రాము తదితరులు పాల్గొన్నారు

# భారీగా బిజెపిలోకి చేరికలు



నేటి ధాత్రి. వీణవంక.వీణవంక మండలం బొంతపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రమేష్ గౌడ్, కొండల్ రెడ్డి ఓదెలు ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘానికి చెందిన 60 మంది బిజెపి పార్టీలో చేరారు.మాజీ మంత్రి ఈటల రాజేందర్, ఏనుగు రవీందర్ రెడ్డి కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను చూసి బిజెపి పార్టీలో చేరుతున్నారని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు .ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఓదెలు వైస్ ప్రెసిడెంట్ చొప్పరి రమేష్ కార్యదర్శి ఐలయ్య, మల్లేష్ ,రాజ్ కుమార్, మల్లయ్య,కార్తీక్, అజయ్, అనిల్, మహేష్, చందు, తదితరులు పాల్గొన్నారు....

# అగ్ని ప్రమాదంలో మూగజీవులు



నేటి దాత్రి న్యూస్ బేల,: మండలంలోని గూడా గ్రామపంచాయతీలు వారంజరిగిన అగ్ని ప్రమాదంలో లో సురేష్ గజానన్ బోయర్ రైతుకు సంబంధించిన రైతు సామాగ్రి పశువుల మేత ఒక ఆవు నాలుగు మేకలు అగ్నికి ఆహుతి అయ్యాయి . రైతు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. మరియు యు.కె అన్ని పశువులు తీవ్ర గాయాలపాలై తెలపడం జరుగుతుంది దీని విలువ సుమారు మూడు లక్షల వరకు ఉంటుంది ఉంటుందని చేపడం జరిగింది. సంఘటన జరిగిన విషయం తెలుసుకొని. స్థానిక ఎంపీపీ వనిత గంభీర్ ఠాక్రే. జడ్పిటిసి అక్షిత సతీష్ పవర్. మున్నార్ పూర్ సర్పంచ్ వాడకర్ తేజ రావు. స్థానిక ఎస్ఐ కళ్యాణ్ గారు సందర్శించడం. జరిగిందీ. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని స్థానిక రైతుకు కుటిఆర్ఎస్ నాయకులు అధికారులు భరోసా ఇవ్వడం జరిగింది.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



నెక్కొండ, నేటిధాత్రి: మండలంలోని రాజీవ్ గాంధీ కూడలిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని జయంతి వేడుకలను నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పిస్తూ కేకును కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం టిపిసిసి సభ్యుడు సొంత రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో రాజీవ్ గాంధీ సేవలు ప్రతిఒక్క భారతీయుని అభ్యున్నతి పరిచే విధంగా ఉన్నాయని భారతదేశంలో అతని సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాహుల హరీష్ రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల నాయకులు రాచకొండ రఘు, కుసుమ చెన్నకేశవులు ,శ్రీనివాస్, సుబ్బారెడ్డి ,సుధాకర్ రెడ్డి, సాయి కృష్ణ, గంధం రాజు, ప్రభాకర్ ,బండి శివకుమార్, మహిపాల్ రెడ్డి ,సింగం ప్రశాంత్, పోలిశెట్టి భాను, దిలీప్ ,చందు రెడ్డి ,జన్ను రవి, ప్రశాంత్ యాదవ్ ,రాజు ,శివ ,యాదగిరి , పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసిలు సర్పంచ్లు , పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్‌లపై చర్యలు తీసుకోవాలి

➤ బీఎస్పీ జిల్లా కోశాధికారి రాజ్ కుమార్



నేటిధాత్రి, కాటారం ఆగస్టు 20 కాటారం పరిధిలోగల పెట్రోల్ బంకుల యాజమాన్యాలు, ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నారని కనీస ప్రమాణాలు కూడా పాటించకుండ వినియోగదారుల హక్కులను కాలరాస్తున్నారని బీఎస్పీ జిల్లా కోశాధికారి బొడ్డు రాజ్ కుమార్ వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని అన్ని పెట్రోల్ బంకుల్లో ఫైర్ సేఫ్టీ గాని, వినియోగదారుల సౌకర్యార్థం ఉండవలసిన కంప్లైంట్ బాక్స్ లు, ఫస్ట్ ఎయిడ్ కిట్ లు కూడా కనిపించడం లేదన్నారు. అలాగే వినియోగదారుల సౌకర్యార్థం ఉండే మూత్ర శాలలు కూడా తాళాలు వేసి దర్శనమిస్తున్నాయన్నారు. బంకుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మరియు తూనికల కొలతల, నాణ్యత విషయంలో కూడా ఇక్కడి ప్రజలకు చాలావరకు అనుమానాలు ఉన్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి అధికారులు తక్షణం వినియోగదారుల హక్కులను కాపాడాలని, వారి కొరకై అన్ని వసతులు పెట్రోల్ బంకుల్లో ఉండేటట్లు చూడాలని ఆయన అధికారులను కోరారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 77వ జయంతి



నేటి ధాత్రి న్యూస్ అదిలాబాద్,: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 77వ జయంతిని పురస్కరించుకొని ముందు అయినా ఫోటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది భారత ప్రధానిగా భారతదేశానికి ఆయన సేవలు చిరస్మరణీయమని స్మరించుకుని ఆదిలాబాద్ రిమ్స్ లో డీజే అధ్యక్షుడు అజిత్ కం గారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో . డిసిసి అధ్యక్షుడు సాజిద్ ఖాన్ గారు. నాయకులు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు మునిగేలా నర్సింగ్. నాయకులు నగేష్ ముర్తుజా సాదిక్. సంతోష్ రసూల్ తదితరులు పాల్గొన్నారు

# బిఎస్పీ సెక్టార్ మండల కమిటీ అధ్యక్షుడిగా రాజబాబు



నేటిధాత్రి, కాటారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల బీఎస్పీ మండల శాఖ సెక్టార్ అధ్యక్షుడిగా బొడ్డు రాజబాబును నియమించినట్లు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పొట్ట సదన్, బిఎస్పీ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ళ రాకేష్ శుక్రవారం తెలిపారు.బిఎస్పి కాటారం మండల సెక్టార్ అధ్యక్షునిగా తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడు మంద ప్రభాకర్, రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పొట్ట సదన్, మంథిని నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ళ రాకేష్ లకు బొడ్డు రాజబాబు కృతజ్ఞతలు తెలిపారు.తనకి ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీని పటిష్ట పరచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రాజబాబు తెలిపారు.బొడ్డు రాజబాబు సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై శాంతియుతంగా పోరాటం చేస్తున్నారు.

# రాజధికారమే లక్షమే బి ఎస్ పి పార్టీ ముఖ్య ఉదేశ్యం



రేగొండ నేటిధాత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కేద్రంలో బి ఎస్ పి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ సూచన మేరకు రేగొండ మండలంలో కార్యకర్తలు సమావేశంలో నిరువాచించారు ఇకరియక్రమలో బి ఎస్ పి పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ ఆర్ ప్రవీణ్ కుమార్ వినిస్ట అధికారిగా హజారుయారు మరియు బి %ంు%పార్టీ జిల్లా అధ్యక్షులు వెలుపకొండ మహేందర్ ముఖ్యదితిగా పలుకొన్నారు ఆయన మాట్లాడుతూ అన్ని మండలలో కమిటీలు ఏరుపాటి గ్రామ స్టాహిలో ఎరుపాటు చేయాలి బిసి ఎస్టి ఎస్సి మన్యార్థిలను కాలుపొకొని రాబోయే రోజూలో రాజా అధికారమే లక్ష్యముంగా పని చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో స్వరోస్ జిల్లా దూడపాక సుమన్ ఆధ్వర్యంలో స్వరో నాయకులను బి ఎస్ పి పార్టీ కి ఆహ్వానించారు రేగొండ బి ఎస్ పి పార్టీ కన్వీనర్ బొమ్మకంటి ఐలయ్య కో కన్వీనర్ మునిగాలామునిగాల నాగరాజు బి ఎస్ పి పార్టీ నాయకులు కొయ్యడ దామోదర్ లేదేల్లా కృష్ణ గురం కుమారస్వామి సకినాల రజినీకార్ ఇంజపెల్లి శ్రీకాంత్ కొయ్యడ రాజు గడ్డం నరేష్ తదితరులను నాయకులు గా నియమించార

# ఘనంగా మాజీప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



నర్సంపేట, నేటిధాత్రి : దివంగత భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 77వ జయంతి వేడుకలు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండెం రామానంద్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య లు మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో నూతన సాంకెతిక విద్యా విధానంలో మార్పు తెచినారు ఓటు హక్కును 21సం నుండీ 18 సం'లకు తీసుకుని వచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అదే విధంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన యువత అన్నీ రంగల్లో సమానమైన స్థానం కల్పించి అన్నీ రంగాలలో ముందుకు తీసుకు వెళ్ళినారు గ్రామీణ నిరుపేదలకు ఎన్నో రకాల సబ్సిడీలను అందించారని, అంతెకాకుండ ఐ టీ రంగం, టెలికమ్యూనికేషన్ రంగాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, బత్తిని రాజేందర్, సీనియర్ నాయకులు కాట ప్రభాకర్, ఓర్సు తిరుపతి ,ములుకల సాంబయ్య, మెర్గు సాంబయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ,చిట్యాల తిరుపతి రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్ ,నాయకులు పాల్గొన్నారు.

# ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా హరితహారం



నేటిధాత్రి, కాటారం కాటారం మండలంలోని దామెరకుంట గ్రామంలో ఆలయ ఫౌండషన్ ఫౌండర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆదేశాల మేరకు మెగా హరితహారం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని లక్ష్మీపూర్, నుండి దుబ్బపల్లి వరకు గల రహదారి వెంట మొక్కలు నాటారు. సుమారుగా 500కు పైగా మొక్కలు నాటినట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించి మొక్కల సంరక్షణ బాధ్యత తీసుకున్న గ్రామ సర్పంచి బాసాని రఘువీర్, కార్యదర్శిలకు ధన్యవాదాలు తెలిపారు

# పీర్ల పండుగను ఘనంగా నిర్వహించారు



నేటి దాత్రి న్యూస్ ఆదిలాబాద్: ఆదిలాబాద్ నియోజకవర్గం బేల మండలం లో పీర్ల పండుగ ఘనంగా నిర్వహించారు. త్యాగాలకు ప్రతీక మొహరం అన్నారు. మహమ్మద్ ప్రవక్త మనవడు అదే చేసిన అత్యున్నత త్యాగాలకు. ప్రతీకగా మొహరం ఉత్సవాలను సోలన్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది కులమతాలకు అతీతంగా ఊరు వాడల లా నియమనిష్టలు నిబంధనలతో మొహరం పండుగను జరుపుకోవడం జరిగింది. బేల లోనే కాకుండా వివిధ గ్రామాల నుండి ఇ పీర్లను ఊరేగింపుగా తీసుకు వచ్చి వీధి వీధి లో తిరుగుతూ ఉత్సవం నిర్వహించడం జరుగుతుంది. వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పేర్లతో సందడిగా మారింది. ఇందులో ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రమాదవశాత్తు వృద్ధుడు మృతి



చెన్నారావుపేట –నేటిధాత్రి: మండలంలోని తిమ్మ రాయన్ పహాడ్ గ్రామంలోని చంద్రు తండాకు చెందిన తేజావత్ రామ్ సింగ్ 65 రోజు మాదిరిగానే గ్రామ శివారు లోనిపాకాల వాగు వద్దకు మేత కోసం పశువులను తీసుకెళ్లాడు ప్రమాదవశాత్తు వాగులో కొట్టుకుపోయి మృతి చెందాడు మృతుడి కుమారుడు రత్నం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ట్రైనింగ్ ఎస్ఐ ప్రేమానంద్ తెలిపారు

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



రాయపర్తి(వరంగల్ రూరల్)నేటి ధాత్రి : ఆగస్టు 20 మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన సంకినేని నరేష్( చంటి)రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు స్థానికులు తెలిపినవివరాల ప్రకారం కిష్టాపురం గ్రామ సర్పంచ్ సంకినేని ఉప్పలమ్మ చిన్న కుమారుడు నరేష్(చంటి)28 బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై తొర్రర్ నుండి కిష్టాపురం వెళ్లుచుండగా నాంచారి మదూరు శివారులో సమయం 7 గంటల సమయంలో వరంగల్ నుండి తొర్రర్ వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తలకు బలమైన దెబ్బ తగలటంతో స్పృహతప్పి రోడ్డుపై పడిపోగా గుర్తించిన స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ గాంధీ ఆసుపత్రికి తరలించిన పరిస్థితి విషమించటంతో మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ ఉస్మానియా కు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు గ్రామములో అందరిని చిరు నవ్వుతో పలకరిస్తూ తిరిగే మిత్రుడు అకాల మరణం చెందడంతో స్నేహితులు జీర్ణించుకోలేక పోవుచున్నారు గ్రామములో విషాద ఛాయలు అమలుకున్నాయి మృతునికి కుమార్తె భార్య ఉన్నారు

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

▶▶ ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రీడలు ప్రారంభం

▶▶ నాయిని రాజేందర్ రెడ్డి,ఇనగాల వెంకట్రాం రెడ్డి



గీసుకొండ,నేటిధాత్రి : భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 77వ జయంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యములో ఇనగాల చారిటబుల్ ట్రస్టు సమాక్షంలో గీసుకొండ మండలం గ్రేటర్ వరంగల్ 15 వ డివిజన్ గొర్రెకుంట గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి,పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రాం రెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంజునాథ గ్రౌండ్ లో క్రీడలను 6 కబడ్డీ జట్లు ,2 ఫుట్ బాల్ జట్లతో పోటీలను నాయిని రాజేందర్ రెడ్డి,ఇనగాల వెంకట్రాం రెడ్డి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట కో ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు కొండేటి కొమురా రెడ్డి, పరకాల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జి గుండాల క్రాంతి, 15వ డివిజన్ కాంటెస్ట్ స్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి ఎలాగొండ ప్రవీన్, గొర్రెకుంట అధ్యక్షులు ల్యాదేల్ల సంపత్, యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్ యాదవ్, ప్రకాష్ రెడ్డి,ముఖ్య నాయకులు,యువకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# మాజీ కార్పోరేటర్ సమ్మిరెడ్డి మృతి



హసన్ పర్తి నేటిధాత్రి హసన్ పర్తి మండలం చింతగట్టు గ్రామం 55వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాయిత సరోత్తమ్ రెడ్డి(సమ్మిరెడ్డి) అనారోగ్యంతో మరణించిగా ఆరూరి యువసేనా వ్యవస్థాపక అధ్యక్షుడు వర్ధన్నపేటనియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జి ఆరూరి విశాల్ అన్న మృతదేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేయచేశారు ఈ కార్యక్రమంలో స్థానిక 65 వ డివిజన్ కార్పొరేటర్ గుగులోతు దివ్యరాణి–రాజునాయక్ ,65వ డివిజన్ సీనియర్ నాయకుడు ఎరుకొండ శ్రీనివాస్ ,చింతగట్టు గ్రామశాఖ అధ్యక్షుడు దామెర సాగర్,రాము చారి, మల్లారెడ్డి, యువరాజ్,ప్రవీణ్,యువకులు తదితరులు పాల్గొన్నారు

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
21-08-2021 శనివారం



# భద్రకాళి ఆలయం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేందుతుంది



**వరంగల్ ,నేటిధాత్రి:** శుక్రవారం నాడు కేంద్రపర్యాటక, సాంస్కృతిక ,ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిశాఖ మంత్రి కిషన్ రెడ్డి హనుమకొండ జిల్లా పర్యటనలో భాగంగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు.ఇంచార్జి డీఆర్వో వాసు చంద్ర , ప్రధానార్చకుడు శేషు ఆధ్వర్యంలో వేదపండితులు, అర్చకులు మంత్రికి ఆలయ మర్యాదల ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి మంత్రిపట్టువస్త్రాలుసమర్పించారు. అనంతర మహా మండపంలో మంత్రికి వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనం చేసి అమ్మవారితీర్థప్రసాదాలందించారు.అనంతరం మంత్రి వేయి స్తంబాల గుడినిసందర్శించారు.ఈసందర్భంగా మంత్రికి ఆలయ అర్చకులు, పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం మంత్రికి రుద్రేశ్వరుడి అభిషేకం చేసి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. దర్శనానంతరం మంత్రికి ఆశీర్వచనం ఇచ్చి, స్వామివారి పట్టు వస్త్రాలు బహూకరించిన వేయిస్తంభాల గుడి అర్చకులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కరోనా మహమ్మారి నుండి ప్రపంచాన్ని కాపాడాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా వుండాలని ఆకాంక్షించారు.హనుమకొండ నగరంలోని భద్రకాళి ఆలయం పర్యాటక కేంద్రంగా మారనుందని, ఇందులో భాగంగానే హృదయ్, స్మార్టిసిటీ పథకం నిధులతో భద్రకాళి బండ్ అభివృద్ధి చెందిందన్నారు.అతి పురాతన, కాకతీయుల నాటి, ఎంతో ఘన చరిత్ర ఉన్న ఆలయం వేయిస్తంభాల గుడి అని అన్నారు. భద్రకాళి దేవాలయానికి, వేయి స్తంభాల రుద్రేశ్వరాలయానికి ఎంతో అనుబంధం ఉందని, ఈ రెండు దేవాలయాలూ కాకతీయుల కాలంలో నిర్మితమైనవే అని. అన్నారు.జిల్లాలోని దేవాలయాల అభివృద్ధి కి అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.అనంతరం మంత్రి అదాలత్ జంక్షన్ లోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు.

# రాష్ట్రాన్ని దివాళా తీయించారు




- కాంట్రాక్టర్ల పేరుతో వేల కోట్ల దోపిడి
- అధికారం కోరకు కేసిఆర్ దేనికైన తెగిస్తారు
- హామీల అమలులో తెరాస పూర్తి విఫలం
- ప్రజల పన్నులతో కేసిఆర్ అక్రమార్జన
- జన ఆశీర్వాద యాత్రలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో,నేటిధాత్రి:** ఏడేళ్లలో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దివాళా తీయించారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంట్రాక్టుల పేరుతో వేల కోట్లు దోచుకున్నారని.. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుర్వినియోగం చేశారని విమర్శించారు. జన ఆశీర్వాద యాత్రలో భాగంగా కిషన్‌రెడ్డి మహబూబాబాద్ జిల్లా, వరంగల్ , హన్మకొండ జిల్లా జన ఆశిర్వాద యాత్రలో మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయిస్తోందని రాష్ట్రం మాత్రం ఇవ్వడం లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుర్చీ, కుటుంబం కోసం దేనికైనా తెగిస్తారని విమర్శించారు.

**యాత్రలో ఉద్రిక్తత.**

మరోవైపు పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేస్తూ తెరాస నేతలతో పాటు, దళిత సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. కిషన్‌రెడ్డి యాత్రను అడ్డుకున్నారు. దీంతో కాసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అనంతరం వర్ధన్న పేటలో నిర్వహించిన సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ప్రధాని మోదీ నాయకత్వంలో కరోనాను ఎదుర్కోవడంలో ప్రపంచంలోనే



ముందున్నామని చెప్పారు. గతంలో పోలి యో వస్తే వ్యాక్సిన్ మన దేశానికి రావడానికి 15 ఏళ్లు పట్టిందని గుర్తు చేశారు. “ వ్యాక్సిన్ తయారీలో భారత్ ముందంజలో ఉంది. 57కోట్ల మందికి వ్యాక్సిన్ అందించాం. కరోనా వ్యాక్సిన్ చివరి వ్యక్తి వరకు ఉచితంగా ఇస్తాం. పొదుపు సంఘాలకు కేంద్ర ప్రభుత్వమే అప్పులిస్తోంది. గ్రామాల్లోని రోడ్లు, వీధి దీపాలు, కార్మికుల జీతాల కోసం నిధులు కేటాయించారు. గతంలో ఎప్పుడు లేనివిధంగా తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోంది. ఆక్సిజన్ ప్లాంట్స్ పెట్టి యుద్ధ విమానాల ద్వారా ఆక్సిజన్ సరఫరా చేస్తున్నాం. బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించారు.తెలంగాణ తల్లి కేసీఆర్ కుటుంబం చేతిలో బందీ అయ్యింది. రెండు పడక గదుల ఇల్లు ఇస్తానని ఏడేళ్లు అవుతుంది. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన నాలుగు నెలల్లో 10 ఎకరాల్లో ఇల్లు కట్టుకున్నారు. రాష్ట్రంలో ఇసుక, లిక్కర్, భూ మాఫియా రాజ్యమేలుతున్నాయి. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. కేసీఆర్‌ను గద్దె దించి.. కాషాయ జెండా ఎగరవేస్తాం” అని కిషన్‌రెడ్డి అన్నారు.

## శ్వేతార్కలో వైభవంగా వరలక్ష్మివ్రతం పూజలు



**కాజీపేట, నేటిధాత్రి:** పట్టణంలో కొలువుదీరిన స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి దేవాలయంలో వరలక్ష్మి వ్రతంను పురస్కరించుకుని దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు ఐనవోలు రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పసుపు నీళ్లతో అభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళల చే సామూహికంగా వరలక్ష్మి వ్రతాలను జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యకర్తలు వెంకటసాయి తేజ, సునంద, పుల్యాల అరుణ్ రెడ్డి, దుర్గం సుధీర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములమవుతాం



**హనుమకొండ, నేటిధాత్రి:** విశ్వవిద్యాలయాలు అభివృద్ధి చెందాలన్నా పేరు ప్రఖ్యాతలు రావాలన్న బోధన- పరిశోధన ముఖ్య భూమి కను పోషిస్తాయి. కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో ప్రభుత్వ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న పరిశోధన అనుభవం కలిగిన అధ్యాపకులకు గైడ్ షిప్ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ఉద్యోగుల సంఘం నాయకులు విసికి అభినందనలు తెలిపారు. 135 వ కాకతీయ విశ్వవిద్యాలయం ఈసీ మీటింగ్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిశోధన అనుభవం కలిగిన అధ్యాపకులను రీసెర్చ్ గైడ్గా తీసుకోవడం డిగ్రీ కళాశాలను రీసెర్చ్ సెంటర్గా చేయుడంకు నవీన్ మిట్టల్ అంగీకారం తెలిపినట్లు సమాచారం. త్వరలో విశ్వవిద్యాలయంలో పీజీ అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేసి విద్యార్థులకు ఎక్కువ మందిని పరిశోధన వైపు మళ్ళించే ప్రయత్నంలో భాగంగానే ఈ అవకాశం ఇచ్చినట్లు జి సి టి ఏ సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. యూనివర్సిటీ అభివృద్ధిలో, అకాడమిక్ లో ప్రభుత్వ కళాశాల అధ్యాపకులము పాలుపంచుకుంటామని కేయూ ఏరియా సెక్రటరీ డాక్టర్ రాంబాబు తెలిపారు. పాలక మండలి సభ్యులు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య మనోహర్ ను కలిసి అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్ డాక్టర్ రవి మరియు సంఘ సభ్యులు డాక్టర్ బి విజయపాల్ రెడ్డి డాక్టర్ డి.సురేష్బాబు, డాక్టర్ భాస్కర్ పాల్గొన్నారు.

## పదోవసారి రక్తదానం చేసిన బొజ్జ సందీప్



**డెస్క్,నేటిధాత్రి:** శివనగర్‌కి చెందిన సామాజికవేత్త బొజ్జ సందీప్ తన సామాజిక స్పృహతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జాక్సన్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ విజయవంతంగా పదోవసారి రక్తదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆపదలో ఉన్నవారికి రక్తం దొరకడం కష్టంగా మారిందన్నారు

## సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే



**హసన్ పర్తి నేటిధాత్రి :** తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రఫీ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర సంఘం లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి హనుమకొండ వరంగల్ జిల్లాల నుండి ఐదుగురిని రాష్ట్ర సంఘం లో అవకాశం కల్పించారు. ఈ సంఘంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వెన్నం సత్యనారాయణ భూపతి సూరి బాబు ఉపాధ్యక్షులుగా రాష్ట్ర సంఘం లో నియమించారు. రాష్ట్ర కార్యదర్శిగా దోమ కుమార్ , పొలం పల్లి సర్వేశ్వరుని మరియు సహ కార్యదర్శిగా సంపత్ ను నియమించారు. ఈ నియామకానికి సహకరించిన ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు లింగమూర్తి జిల్లా కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా రాష్ట్ర కార్యవర్గంలో నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన ఉపాధ్యక్షులు కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర సంఘం ఏ కార్యక్రమం చేపట్టినా ఆ కార్యక్రమంలో మా వంతు బాధ్యతగా పని చేస్తామని రాష్ట్ర , ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆదేశానుసారం నడుచుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం



**కాజీపేట,నేటిధాత్రి:** దేశ సమగ్ర అభివృద్ధి చర్యలతో పాటు, ఐటీ రంగం శాస్త్ర సాంకేతికలకు ఆద్యుడిగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్ అన్నారు. శుక్రవారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని బైరి లింగమూర్తి ఆధ్వర్యంలో మడికొండ చౌరస్తాలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత రాజీవ్ గాంధీదేనని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన ప్రజాస్వామ్య దేశానికి అతి చిన్న వయసులోనే ప్రధాని పదవి చేపట్టి దేశాన్ని అభివృద్ధిలోకి తెచ్చేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వస్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అమెరికా, జపాన్ దేశాలతో పాటు ఎదుగుదల శక్తిగా భారత్ ను తీర్చిదిద్దారని పేర్కొన్నారు. 1989లో దళితులపై జరుగుతున్న దాడులను నివారించడానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీదేనని కొనియాడారు. వస్కుల శంకర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారాల వెంకన్న, బిల్లా రవీందర్, గుర్రం అమర్నాథ్, కుర్ల మోహన్, వస్కుల నాగరాజు, దువ్వ విజయ్, వేణు, భోగి శ్రీనివాస్, బైరి లింగరాజు, కోళ్ల శ్రీనివాస్, ఇల్లందుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ క్యాంపస్ కబుర్లు




**కేయూ క్యాంపస్, నేటిధాత్రి:** అవకతవకలకు పాల్పడిన పరీక్షా కేంద్రం మార్పు కాకతీయ విశ్వవిద్యాలయం డిగ్రీ ఆరవ సెమిస్టర్ బి.ఏ,బి. కామ్., బిఎస్సి, బి.ఏ మరియు బిసిఏ పరీక్షలు ఈ నెల తొమ్మిదవ తారీకు నుండి జరుగుతున్న విషయం తెల్సిందే. దానిలో భాగంగా నర్సంపేట్ లోని బాలాజీ ఉమెన్స్ డిగ్రీ కాలేజీ నందు మాల్ ప్రాక్టీస్ అవకతవకలు జరుగుతున్నదని పరీక్షల విభాగము అధికారుల దృష్టి కి వచ్చినందున ఆ పరీక్షా కేంద్రాన్ని సమీపములోని ఆచార్య డిగ్రీ కాలేజీ, నర్సంపేట్ మార్చారు. కావున విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి రేపటి నుంచి జరగబోయే పరీక్షలకు ఆచార్య డిగ్రీ కాలేజీ, నర్సంపేట్లో హాజరు కాగలరని పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్. పి. మల్లారెడ్డి మరియు అదనపు పరీక్షల నియంత్రణాధికారులు డాక్టర్ వై. వెంకయ్య మరియు డాక్టర్ పి. సదానందంలు తెలియచేశారు. కళాశాలలు బాధ్యతా రాహిత్యంగా అవకతవకలకు పాల్పడినచో యూనివర్సిటీకున్న ఆయా కళాశాలల అనుబంధాన్ని రద్దు చేస్తామని యూనివర్సిటీ అధికారులు హెచ్చరించారు.

**ఐసెట్ పాస్ వర్డ్ విడుదల**

రెండవ రోజు ఆగష్టు 20 వ తేదిన టిఎస్ ఐసెట్ ప్రవేశ పరీక్షకు కేయూలోని ఐసెట్ కార్యాలయంలో ఉదయం 8.00 గంటలకు కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్, కన్వీనర్ ఆచార్య కే రాజి రెడ్డి తో కలిసి పాస్ వర్డ్ ను విడుదల చేసారు.

**ఐసెట్ పరీక్ష ప్రశాంతం**

తెలంగాణా రాష్ట్రంలోని ఎం.బి.ఎ, ఎం సి ఎ కోర్సులలో ప్రవేశాలకోసం శుక్రవారం నిర్వహించిన టిఎస్ ఐసెట్ -2021 ప్రవేశ పరీక్షా రెండవ రోజు ప్రశాంతంగా ముగిసింది మూడవ సెషన్ లో మొత్తం 21998 విద్యార్థులు కు గాను 19063 (87 శాతం) మంది విద్యార్థులు హాజరు అయినారు అని కన్వీనర్ ఆచార్య కే రాజి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులలోని మూడు సెషన్స్ లలో 86 శాతం హ్జారైనట్టు అయన తెలిపారు. వరంగల్లోని ఎనిమిది కేంద్రాల లో మూడవ సెషన్ లో మొత్తం 1799 విద్యార్థులు కు గాను 1645 విద్యార్థులు హాజరు అయినారు అని కన్వీనర్ ఆచార్య కే రాజి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

**ప్రజల అవసరాలకు ఉపయోగపడే పరిశోధనలు జరగాలి**

వర్సిటీలు పరిశోధనకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులను పరిశోధన వైపు ఆకర్షింప చేస్తూ నూతన అంశాలపై ప్రజలకు ఉపయోగపడే అవసరాలపై పరిశోధన కొనసాగాలని విద్యావేత్తలు కోరుకుంటున్నారు. బోధన పరిశోధన మధ్య శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకో గలిగితే విశ్వవిద్యాలయాలు పూర్వవైభవాన్ని తెచ్చుకుంటానని ఎన్సీఈఆర్టీ బొపాల్ ఆచార్యులు డాక్టర్ రమేష్ అన్నారు.

## సభ్యులకు ఇన్సూరెన్స్ బీమా అందజేత



**కాజీపేట, నేటిధాత్రి:** మరణించిన పొదుపు సమితి సభ్యులకు సంఘం అండగా ఉంటుందని శ్రీ సాయి పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు చందా రాజు జయపాల్ అన్నారు. ఇటీవల అనారోగ్య కారణాల వలన మరణించిన నారాయణగిరి గ్రామ పరిధిలోని పురుషుల పొదుపు సంఘం సభ్యులు గౌరిషెట్టి శిరీష్ కుమార్, కర్ర రవీందర్ రెడ్డి, చల్లురి రాజయ్య, ముప్పరం గ్రామ పరిధిలోని సంఘం సభ్యులు కందుకూరి బాలస్వామి లకు సంఘం తరుపున ఒక్కొక్కరికి రూ.35వేల చొప్పున మొత్తం లక్ష నలభై వేల రూపాయలు వారి స్వగృహం నందు కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమితి గణకులు ఎడ్ల నగేష్,సంఘం అధ్యక్షులు వక్కల సుధాకర్, రవీందర్, పాలకవర్గ సభ్యులు ఆకుల రాముర్తి, ముత్తోజు వెంకట్రాజం, చల్లగండ గాలి రెడ్డి, వక్కాల రాజశేఖర్, రావుల రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, కందుకూరి రత్నం, వజ్ర దేవరాజు, ఎండి. రజాక్ పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**కాజీపేట,నేటిధాత్రి:** పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ జ యంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాజీపేట చౌరస్తాలో ఏర్పాటుచేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థలో సంస్కరణలు, ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి దేశంలోనే సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ నాందిపలికాడని అన్నారు. 18 సంవత్సరాలకు ఓటు హక్కును కల్పించి యువకులు కూడా రాజకీయంలో వచ్చే విధంగా చేసిన మహోన్నతమైన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. అనంతరం కేకును కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఫాతిమానగర్ లోని వృద్ధాశ్రమం, మానసిక వికలాంగుల కేంద్రంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్, పిఏసీఎస్ డైరెక్టర్ మెరుగు రాజయ్య, సందేల విజయ్, మద్దెల శోభ, అర్చన, లలిత, మానస, బైరబోయిన రమేష్, పెద్దపల్లి విజయ్,రాడపాక కిషన్, కాసర్ల నగేష్, సత్యవరం మధుకర్, యాసీన్, మహేష్, చిన్న, టింకు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ 77వ జయంతి



**నేటిధాత్రి జయశంకర్ భూపాల పల్లి:** జిల్లా ఈ సందర్భం గా రేగొండ మండల కేంద్రంలోని ఇందిరమ్మ విగ్రహం దగ్గర రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప కాయల నర్సయ్య గారి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి ఘనంగా చేయడం జరిగింది జిల్లా ఉపాధ్యక్షులు భలే రావు రామారావు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేక్ కట్ చేసి ఇ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈనాటి కార్యక్రమంలో ఎస్సీ సెల్ రేగొండ మండలం అధ్యక్షులు మేకల రవికుమార్ మండల ప్రధాన కార్యదర్శి పత్తి తిరుపతి మండల కార్యదర్శి బానోతు రవీందర్ రేగొండ గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లేపల్లి చంద్ర మొగిలి లింగాల గ్రామ కమిటీ అధ్యక్షులు ఆకుల మల్లయ్య రేగొండ యూత్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎండి అస్లాం కోనరావుపేట గ్రామ కమిటీ నాయకురాలు జవ్వాజి పోషక్క కొలిపాక సంపత్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ అరెస్ట్ లతో ఉద్యమాలను ఆపలేరు



**నేటిధాత్రి భూపాలపల్లి:** భారత విద్యార్థి సమైక్య భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రగతి భవన్ ముట్టడి కి వెళ్తున్న విద్యార్థి యువజన నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి కిరణ్ ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతు ఈ రాష్ట్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం దొరల పాలన కొనసాగుతుందని నిరుద్యోగ భృతి ఇవ్వకుండా విడుదల చేయకుండా రేషనలైజేషన్ పేరుతోటి ప్రభుత్వ స్కూల్ పాఠశాల మూసివేయి ప్రక్రియను కొనసాగిస్తూ 70 వేల పైగా టీచర్ పోస్టులు చేస్తున్నటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాలను నిన్ను తీసుకు వస్తుందని వారు ఉన్నారు అదేవిధంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా ఉపాధి అవకాశం కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ పిజు రియబర్స్ మెంట్స్ వెంటనే విడుదల చెయ్యాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సోడి స్రావని ,రమేష్ ,అంజి ,రాజు తదితర లు పాల్గొన్నారు

# సామూహిక వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమాలు



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల వ్యాప్తంగా శ్రావణ మాసంలో పౌర్ణమి ముం దు వచ్చే శుక్రవారాన్ని శ్రావణ శుక్రవారంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం ఆచరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రంలోని మత్స్యగిరి స్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమాలకు దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి ఏర్పాట్లు చేపట్టగా,ఆలయ అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి జగన్మాత అయిన అమ్మవారు వరలక్ష్మిగా కొలువుదీరి వరాలిచ్చే చల్లని తల్లి వరలక్ష్మీ దేవి అనుగ్రహం కోసం మహిళలచే సామూహిక వరలక్ష్మీ వ్రతం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం విశిష్టత శ్రావణ మాసంలో ప్రతిరోజు విశిష్టమైనవి ముఖ్యంగా సోమ శుక్రవారాలు, పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారానికి ప్రత్యేక విశిష్టత ఉంది పురాణాల ప్రకారం పూర్వం చారుమతి అనే పుణ్యవతి తల్లిదండ్రులను, అత్త మామలను సేవిస్తూ భర్త పట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తూ వినయ విధేయతలతో జీవనం కొనసాగిస్తుండగా. ఒక రోజు చారుమతి కలలో వరలక్ష్మి అమ్మవారు కనిపించి నీవు శ్రావణ పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారము నన్ను పూజిస్తే అష్ట ఐశ్వర్యాలు పొందుతావని తెలిపి అదృశ్యమవడం. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు వరలక్ష్మి వ్రతాన్ని చారుమతి ఆచరించి అమ్మవారి అనుగ్రహాన్ని పొందడం. అప్పటినుంచి ప్రతిఒకరు వరలక్ష్మి వ్రతం ఆచరించి వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తున్నారని పురాణాలు చెప్తున్నాయి.

# త్యాగాలకు ప్రతీక మొహరం



**నేటిధాత్రి వీణవంక:** వీణవంక మండలం లోని నర్సింగాపూర్ గ్రామంలో మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన అత్యున్నత త్యాగానికి ప్రతీక మొహర్రం. త్యాగాల స్మరణ ద్వారా మానవ జీవితం లోని నిజమైన స్ఫూర్తిని మోహరం చాటు తుందని మానవతా వాదాన్ని ప్రతిబింబించే మోహరం సందర్భంగా ఆ త్యాగాన్ని మాజీ మంత్రి ఈటల రాజేందర్ గుర్తు చేశారు మోహరం కులమతాలకు అతీతంగా జరుపుకోవడం సంతోషకరం అన్నారు గ్రామస్తులు మట్టి కీల సందర్భంగా బెల్లం పానకం తో చేసిన షర్బత్ తో ప్రత్యేక పూజలు నిర్వహించారు పూనకం వచ్చిన భక్తులు అగ్నిగుండం లో నడిచారు ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు రజాక్ సభ్యులు మహమ్మద్ అలీ హా జు మియా రఫీ సర్వర్ బందే హోలీ అమర్ ఇమ్రాన్ చాన్ పా సా శివ సాయి గణేష్ రజ్జు రహీం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో వరంగల్ జిల్లా ఖ్యాతిని చాటాలి



**కాజీపేట, నేటి ధాత్రి:** సిద్దిపేటలో ఈ నెల 29 నుంచి 31వరకు జరుగు రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఖో ఖో క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చి రాష్ట్ర స్థాయిలో వరంగల్ జిల్లా ఖ్యాతిని చాటాలని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ అన్నారు. జనగామ డీసీసీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే బాల బాలికల ఎంపిక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో సంభాషించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు కావాల్సిన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.క్రీడాకారులకు వారంరోజుల పాటు తన సొంత ఖర్చులతో సోమిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి మంచి పోషకాలతో కూడిన ఆహారం, వసతి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, కాంటెస్ట్ కార్పొరేటర్ సందేల విజయ్, వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం ప్రధాన కార్యదర్శి పి.శ్యాంప్రసాద్, కత్తి కుమారస్వామి, సత్యవరం మధుకర్, కైలాష్ యాదవ్, శ్యామల పవన్ కుమార్, కొమ్మలు, రాజరపు రమేష్, మనుపాటి రమణ, రాంబాబు, జి.సదానందం, జి.నారాయణ, ఎస్.కుమారస్వామి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 77వ జయంతి వేడుకలు



**నేటిధాత్రి భూపాలపల్లి:** దివంగత భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ యొక్క77వ జయంతి వేడుకలు భూపాలపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగ వేడుకలు నిర్వహించడ%శీ% జరిగింది. ఈ సందర్భంగా దేవన్ జిల్లా ఉపాధ్యక్షులు పసునుటి రాజెందర్,జోగా బుచ్చయ్య లు మాట్లాడుతూ స్వర్గియ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి గ ఉన్నప్పుడు దేశంలో నూతన సాంకెతిక విద్యా విధానంలో మార్పు తెచినారు. ఓటు హక్కును 21సం"ల నుండి 18 సం'లకు తీసుకుని వచ్చిన ఘనత రాజీవ్ గాంధీ గారికే దక్కుతుంది. అదేవిధంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన,యువత అన్నీ రంగాల్లో సమానమైన స్థానం కల్పించి,అన్నీ రంగాలలో ముందుకు తీసుకు వెళ్ళినారు. గ్రామీణ నిరుపేదలకు ఎన్నో రకాల సబ్సిడీ లను అందించినారు. అంతెకాకుండ ఐటీ రంగం టెలి కమ్మునికెషన్ రంగాన్ని అభివృద్ధి చేసినారు. నిరుపేదలకు, యువతకు, మహిళలకు,విద్యార్థులకు అనేక రంగాలలొ నైపుణ్యతను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు బట్టు కర్నాకర్, ఎస్టి సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ పొరిక సమ్మయ్య, బౌతు రాజేశ్, పొనకంటీ శ్రీనివాస్,ఐలవెని రమేష్,కంచర్ల సదానందం, కాగిథొజు రమణ చారి,బొడ్డు అశోక్,కె.రాజన్న,నోముల రాకేష్,పైతరి రాజు,బుర్ర రజనికాంత్,రాములు నాయక్,పుల్ల మహేష్, క్రిష్నముర్తి,ఇజాజ్,శివరామ్,ఉస్మాన్,విజెందర్,కిషోర్,జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఎన్నిక



**చిట్యాల,నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల అంబేద్కర్ యువజన సంఘము సమావేశం చిట్యాల మండల కన్వీనర్ గుర్రం రాజేందర్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య, జిల్లా అధ్యక్షులు పుల్లా ప్రేమ్ సాగర్ లు పాల్గొని వారు మాట్లాడుతూ తూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తున్న వారి సేవలను గుర్తించి ఏవైఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రెండవ సారి కూడా మండల అధ్యక్షులుగా బొడ్డు ప్రభాకర్ ను అలాగే జిల్లా ప్రచార కార్యదర్శిగా గుర్రపు రాజేందర్ లను నియమించడం జరిగిందని రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య జిల్లా అధ్యక్షులు పుల్లా ప్రేమ్ సాగర్ లు తెలిపారు. దళితులపై జరుగుతున్న సంఘటనలపై స్పందించి దళితులకు అన్యాయం జరుగకుండా చూడాలని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఏవైఎస్ కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు ఈ సందర్భంగా ప్రభాకర్, రాజేందర్ లు మాట్లాడుతూ మమ్మల్ని నియమించిన రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య, జిల్లా అధ్యక్షులు పుల్లా ప్రేమ్ సాగర్ లకు సహకారం అందించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవైఎస్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగేందర్ చిట్యాల మండల కో-కన్వీనర్ సరిగొమ్ముల రాజేందర్ గుర్రం తిరుపతి పుల్ల ప్రతాప్ గుర్రం రాజమౌళి గురుకుంట్ల కిరణ్ బొట్ల ఆనందం మ్యాదరి సునీల్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాజీవ్ గాంధీ 77 వ జయంతి వేడుకలు



**చిట్యాల,నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 77 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా మూల శంకర్ గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చేసిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు18 సంవత్సరాల నిండిన పౌరులకు ఓటు హక్కు కల్పించాడు అని అన్నారు, అలాగే వారి ఆశయాలను తుది వరకు కొనసాగిస్తామని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భానోత్న శ్రీనివాస్ నాయక్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య టౌన్ అధ్యక్షులు సాంబశివరావు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర రఘు గౌడ్ శివ కృష్ణ గౌడ్ బుర్ర కృష్ణ ములుగు కుమార్ గోల్ కొండ సతీష్ మైదాం కార్తీక్ తదితర గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు



**హుజుర్నగర్, నేటిధాత్రి:** హుజూర్ నగర్ పట్టణంలో శుక్రవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజివ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ చౌరస్తాలో ఉన్న విగ్రహానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున రావు, దక్షిణ మధ్య రైల్వే జెడ్,ఆర్,యూ,సి మెంబర్ ఎర్ర గాని నాగన్న గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ ఎండీ అజీజ్ పాషా, మాజీ పి.సి.సి మెంబర్ సాముల శివారెడ్డి పూలమాలలు వేసి, మిఠాయి లు పంచి రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా భారత దేశానికి చేసిన సేవలను స్మరించుకో వటం జరిగింది. అనం తరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కడప్పు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా హాస్పిటల్ లో రోగులకు పాలు, పండ్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గల్లా వెంకటేశ్వర్లు, పట్టణ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య, నాయకులు బాచ్ మంచి గిరిబాబు, ముస్లిం సత్యనారాయణ, మేళ్లచెరువు ముక్కంటి, పి రామ్మూర్తి, నందిగామ శ్రీను, ఇట్టి మల్ల బెంజిమెన్, కోల మట్టయ్య, కష్టాల రవీందర్, రెడిపొంగు రాము, కోడి మల్లయ్య, సుదర్శన్, తెప్పని ఎలమంద, సంక్రాంతి కోటేశ్వరరావు, కంకణాల పుల్లయ్య, సప్పిడి సావిత్రి, గడ్డం వెంకటమ్మ, కష్టాల ముత్తయ్య, కోళ్ల పూడి డేవిడ్, అజ్మతుల్లా, కొబ్బెర వెంకన్న, పాలకూరి లాలు, వేముల ఆనంద్, యూత్ కాంగ్రెస్ నాయకులు తెల్లబోయిన శ్రీనివాస్, పులి బాలకృష్ణ, పులి లోకేష్, గోపాల్ దాస్, కందుల వినయ్, లక్కీ, అభినవ్ కృష్ణ, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లిలో మొహర్రం వేడుకలు



**సుబేదారి (వరంగల్ అర్బన్ ) నేటిధాత్రి** :మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం వేడుకలను ముస్లింలు శుక్రవారం వడ్డేపల్లి లో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. యం. డి. యాకుబ్ అలీ ఆధ్వర్యంలో ముస్లిం మత నాయకులు ఆరిఫ్ ,అక్మల్ పాషలు పీరీల సవార్లను డప్పు చప్పుళ్లతో వడ్డేపల్లి లో పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. మతాలకు అతీతంగా హిందూ ముస్లింలు హస్సేన్ ,హుస్సేన్ త్యాగాలను స్మరించుకున్నారు. 60 వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినయ భాస్కర్, మాజీ కార్పొరేటర్లు కేశబోయిన అరుణ,మిడిదొడ్డి స్వప్న, ముస్లిం నాయకులు జమాల్, పిరోజ్, అఫ్రోజ్, ఆషిఫ్ ,విజెందర్ పీరీల సవాళ్లను దర్శించుకుని భక్తి శ్రద్ధలతో కొలిచారు.

# బ్యాంకు అధికారుల ఫిర్యాదుతో కేసు నమోదు

**సుబేదారి( వరంగల్ అర్బన్) నేటిధాత్రి:** హనుమకొండ నక్కలగుట్ట లోని కెనరా బ్యాంకు లో నకిలీ డాక్యుమెంట్లతో రూపాయలు 3.87కోట్ల మేర రుణాలు తీసుకున్న వారిపై బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సుబేదారి సీఐ రాఘవేందర్ తెలిపారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 20 మంది బిజినెస్, ఇంటి నిర్మాణం పేరుతో నక్కలగుట్ట బ్రాంచ్ లో రుణాలు పొందినట్లు తెలిపారు. బ్యాంకు విజిలెన్స్ అధికారుల విచారణలో ఒకే ఇంట్లో నివసిస్తూ నకిలీ డాక్యుమెంట్లతో కుటుంబ సభ్యుల పేరున లోన్లు పొంది ప్రభుత్వ రాయితీ అమౌంట్ ను కూడా వాడుకున్నట్లు గుర్తించిన అధికారులు పోలీసులకు ఫిర్యాలదు చేశారు .దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# అక్షర భారత్ విద్యా కేంద్రం ప్రారంభోత్సవం



**నేటిధాత్రిభూపాలపల్లి:** టేకుమట్లమండల రామకృష్ణాపూర్,(టి)గ్రామంలో,అభి హెల్ప్ లైన్ %డ% ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటైన తెలంగాణ 'అక్షర భారత్'విద్యా ప్రాజెక్టు లో భాగంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ అజయ్ బాబు, జిల్లా కోఆర్డినేటర్ మిట్ట పల్లి శ్రీధర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మండల కోఆర్డినేటర్ శనిగరపు సురేష్ ఆధ్వర్యంలో గ్రామ కో.ఆర్డినేటర్ కోమకుల సమ్మయ్య.అధ్యక్షతన అక్షర భారత్ విద్యా కేంద్రం ప్రారంభించడం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ గునిగంటి మహేందర్ గౌడ్ పాల్గొని వయోజనాలకు చదువుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బొండ్ల పావని .నర్సయ్య జిన్న కుమారస్వామి గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**నల్లబెల్లి-నేటి ధాత్రి:** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు జిల్లా నాయకుడు మాలోతు రమేష్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ ,మాలోతు చరణ్ సింగ్, మేడపల్లి ఎంపిటిసి మాలోత్ అంజలి మోహన్, జిల్లా డెలిగేటు జిల్లా మునిందర్, మండల నాయకులు మాజీ ఎంపిటిసి ఇస్తారు శేఖర్ గౌడ్, జెట్టి రామ్మూర్తి ,బత్తిని మల్లయ్య ,చంద్ర చారి నారక్కపేట ఉపసర్పంచ్ వద్దూరి రమేష్ ,ముచింపుల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ ,అత్తే నవీన్, పోగుల కుమారస్వామి, పాలకుర్తి శ్రీనివాస్ ,పిట్టల మల్లయ్య పెరుమండ్ల రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ జయంతి వేడుకలు



**నేటిధాత్రికమలాపూర్(హన్మకొండ):** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రములో ఘనంగా జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు చరణ్ పటేల్ సీనియర్ నాయకులు తౌతం రవీందర్,నాయకులు ఐలయ్య, ప్రభాకర్,కనకరత్నం,నరసింఘం,రవి తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్‌కు ఘన నివాళి అర్పించారు.

# ఘనంగా రాజీవ్ జయంతి వేడుకలు



**నేటిధాత్రికమలాపూర్(హన్మకొండ):** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రములో ఘనంగా జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు చరణ్ పటేల్ సీనియర్ నాయకులు తౌతం రవీందర్,నాయకులు ఐలయ్య, ప్రభాకర్,కనకరత్నం,నరసింఘం,రవి తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ చిత్ర పటానికి దండ వేసి ఆయనకు ఘన నివాళి అర్పించారు.

# వరంగల్ మార్కెట్ చైర్మన్‌గా దిడ్డి భాగ్యలక్ష్మి



**ఎనుమాముల(వరంగల్):నేటిధాత్రి:** వరంగల్ వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ గా దిడ్డి భాగ్య లక్ష్మిని నియమిస్తూ ప్రభుత్వం గురువా రం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది వరంగల్ మార్కెట్ చరిత్రలో తొలిసారిగా మహిళకు అవకాశం కలిపి ంచడంతో మార్కెట్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడిగా కాలేరు కరమ్ చంద్ మరియు వరంగల్ జిల్లా మార్కెటింగ్ అధికారి , వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, గ్రేటర్ వరంగల్ మేయర్ లను సైతం సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు.

# నకిలీ సేల్స్ టాక్స్ ఆఫీసర్ అరెస్ట్

**సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిదాత్రి** :కమర్షియల్ సేల్స్ టాక్స్ ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫీస్ నంటూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తిని సుబేదారి పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రెండు సెల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్ రూపాయలు ఐదు వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏ సి పి జితేందర్ రెడ్డి తెలిపిన ప్రకారం హనుమకొండ రెడ్డి కాలనీ ప్రాంతానికి చెందిన ఎం.డి షఫీ ఉద్దీన్ గతంలో హైదరాబాద్, నిజామాబాద్ ప్రాంతాల్లో కమర్షియల్ టాక్స్ కన్సల్టెంట్ దగ్గర పని చేసినట్లు తెలిపారు. వరంగల్ హనుమకొండ జంటనగరాల్లోని షోరూమ్ డీలర్ల ఫోన్ నెంబర్లు తెలుసుకొని తన వద్ద ఉన్న రెండు మొబైల్ ఫోన్లతో మాట్లాడి సేల్స్ టాక్స్ పెండింగ్ లో ఉన్నది అది క్లియర్ చేసుకోకపోతే రైడ్ చేసి షాపు సీజ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడేవారు . ఈనెల 16వ తేదీన హంటర్ రోడ్ లోని కె ఎస్. డీజిల్ సేల్స్ అండ్ సర్వీస్ షాపు యజమానిని బెదిరించి బలవంతంగా రూపాయలు 30000 డిమాండ్ చేయగా, షాపు యజమాని రూపాయలు 5000 చెల్లించినట్లు పేర్కొన్నారు. సుబేదారి ఎస్ ఐ ఎన్. వీరేందర్ తన సిబ్బందితో న్యూ శాయంపేట జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడు పోలీసులను చూసి మోటార్ సైకిల్ పై పారిపోతుండగా పట్టుకొని విచారించగా అతను చేసిన నేరాలను ఒప్పుకున్నట్లు తెలిపారు .నిందితున్నీ గుర్తించడంతో ప్రతిభ కనపరిచిన సుబేదారి సి.ఐ. ఏ. రాఘవేందర్ ఎస్ ఐ ఎం. వీరేందర్, సిబ్బంది హెచ్. సుమన్,ఎం. ప్రభాకర్,ఎస్. రాములను ఏ సి పి జితేందర్ రెడ్డి ఈ సందర్భంగా అభినందించారు.

# గిడ్డంగుల నిర్మాణ పనులకు శంకుస్థాపన

**నల్లబెల్లి-నేటి ధాత్రి:** మండలంలోని గుండ్లపహాడ్ శివారు రాజన్న బోడ్ వద్ద స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్(రాష్ట్ర గిడ్డంగుల సంస్థ) ద్వారా 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 2 గోదాములు మంజూరూ కాగా శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి శుక్రవారం విచ్చేసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదాముల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ఈ ఏడాదిలోనే రైతులకు అందించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు అలాగే గుండ్లపహాడ్ నుండి మెడపల్లి గ్రామం వరకు ప్రధాన మంత్రి సడక్ యోజన నిధుల ద్వారా బిటి రోడ్ మంజూరు చేసిన ఎమ్మెల్యే త్వరలోనే టెండర్ ప్రక్రియ కూడా పూర్తి చేసి రెండు గ్రామాలకు రోడ్డును అందుబాటులో ఉండే విధంగా చూస్తానని గత పాలకుల నిర్లక్ష్యంతో నల్లబెల్లి మండలం వెనక బడిన మాట వాస్తవం తాను ఎమ్మెల్యే అయిన తర్వాత మండల అభివృద్ధికి ఒక



ప్రత్యేక నిర్దిష్ట ప్రణాళిక సిద్ధం చేసి మండలాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుక వెళ్తున్న అని అదేవిధంగా మండల కేంద్రాన్ని నర్సంపేట దీటుగా నియోజకవర్గంలోనే మోడల్ మండలంగా అభివృద్ధి చేసే విధంగా నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా మండల ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పవన్ కుమార్, ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాని, వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పాలేపు రాజేశ్వరరావు,పిఎసియస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీ,ఆర్యస్యస్ మండల కో-ఆర్డినేటర్ గోనెల పద్మ, ఎస్ డబ్ల్యు సి ఏఈ మై నొద్దిన్,సర్పంచ్ లు కట్టయ్య, జాతోటు పద్మ తిరుపతి, ఎంపీటీసీ అజ్మీరా లక్ష్మి సామ్య, నాన బోయినరాజారాం, సురేష్, తిరుపతి,అమరెందర్, నాయకులు మోహన్ రెడ్డి,చిట్యాల సీతారాంరెడ్డి, చెంద్రమోలి, ఓదెల రవి, కారుకూరి అరిను, పెంట శివ చింత కొమురెల్లి, చల్లా యాదగిరి, కొండొజు వెంకన్న, సుధాకర్, లింగారెడ్డి,రాజిరెడ్డి, మల్లారెడ్డి, ఆదిరెడ్డి, మోహన్, యూత్ నాయకులు వర్ధం నర్సింహారెడ్డి, మైలగాని సురేశ్, మండలంలోని అన్ని గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ వేడుకల్లో పాల్గొన్న కృష్ణ చైతన్య

చెన్నారావుపేటనేటిధాత్రి:మండలంలోని అక్కలచెడ గ్రామంలోని హర్యా నాయక్ తండా లో జరిగిన తీజ్ వేడుకలకు చెన్నారావుపేటమండల టి.ఆర్.ఎస్.నాయకుడు కంది కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తండాకి చెందినయువతి,యువకులు,పెద్దలు,మహిళలు నాయకుడు రాగానే ఎదురేగి స్వాగతం పలికారు.అనంతరం ఆయన గిరిజనయువతులతోబుట్టలు ఎత్తుకొని వారికి శుభాకాంక్ష లుతెలిపారు.ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ గిరిజనులు తమసంప్రదాయం ప్రకారం తీజ్‌వేడుకలను జరుపుకో వడం అభినందనీయమని అన్నారు. అలాగే యాడి అమ్మవారు,సేవాలాల్ దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలతో



రైతులంతా ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సంవత్సరం కరోనా పూర్తిగా అంతరించిపోయి ప్రతి ఒక్కరు సుఖశాంతులతో జీవించాలని అమ్మవారినిప్రార్ధిస్తున్నానని అన్నారు.అనంతరం తండా వాసులతో కలిసి నృత్యం చేశారు.ఈ కార్యక్రమంలో తండా పెద్ద మనుషులు బాధావతు రాంల వీరు,బాధావతు భద్రు,మాజీ ఉప సర్పంచ్ బాధావతు రవితేజ, రవి నాయక్,సతీశ్, నవీన్, గణేశ్, మౌనిక,విజయ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోహర్రం వేడుకలు

వేలేరు: నేటి ధాత్రి అసోయ్ దూల అంటూ అలాయ్ చుట్టూ యువకులు చిందులు వేస్తూ ఎంతో ఉత్సాహంగా పల్లెల్లో మోహర్రం( పీర్ల ) పండుగ ఘనంగా జరుపుకుంటున్నారు. పీర్ల పండుగ వచ్చిందటే హిందూ, ముస్లిం అనే మతభావం లేకుండా ఎంతో ఉత్సాహంగావేడుకలు జరుపుకో వడం ఆనవాయితీ. వేలేరు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో శుక్రవారం మోహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. మండలం లోని పీచర గ్రామంలో ఎంపీటీసీ జల్తారి సంపత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,



వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ , పీరీలను దర్శించుకుని పీర్ల కు దట్టీ కట్టి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమం లో వార్డు మెంబర్ సభ్యులు అత్తెన రాజేందర్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సలీమ్ మాలిక్, అజీజ్, సుమన్ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోహర్రం వేడుకలు

గరిడేపల్లి,నేటిధాత్రిబీ అసోయ్ దూల అంటూ అలాయ్ చుట్టూ యువకులు చిందులు వేస్తూ ఎంతో ఉత్సాహంగా పల్లెల్లో మోహర్రం ( పీర్ల ) పండుగ ఘనంగా జరుపుకుంటున్నారు. పీర్ల పండుగ వచ్చిందటే హిందూ, ముస్లిం అనే మతభావం లేకుండా ఎంతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ. గరిడేపల్లి మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో శుక్రవారం తెల్లవారుజామున మోహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. మండలం లోని పోనుగొడు గ్రామంలో భక్తులు పీరీలను దర్శించుకుని పీర్ల కు దట్టీ కట్టి ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో పోలంపెల్లి



సురేష్, కోమరాజు గౌతమ్, పోలంపెల్లి సైదులు, ఆనంతు నాగేంద్రబాబు, పోలంపెల్లి లక్ష్మయ్య, షేక్ ఫైయజ్, కోమరాజు గోవర్ధన్, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానిరాజీవ్ గాంధీ 77 వ జయంతి వేడుకలు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నేటిదాత్రి ఆగస్టు20 ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 77 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుల వెంకట్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఐటీ రంగానికి మొట్టమొదటిగా పునాది వేసినదూరదర్శన్ టెలికమ్యూనికేషన్ రంగాన్ని దేశంలో కొత్త గ్రామ పంచాయతీల బలోపేతానికి కేంద్రం నిధులనునేరుగాగ్రామ పంచాయతీలకు మళ్లించిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ చేసిన సేవలు దేశంలో వివిధ రకాల జాతులకు అభివృద్ధి జరిగాయని కొనియాడారు



ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చిట్టి ఆనంద్ రెడ్డి ఎస్సి సెల్ అధ్యక్షుడు బడుగు లింగం మైనార్టీ సెల్ అధ్యక్షుడు మంజూరు అలీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జామాల్ , నాయకులు ముజఫర్,ముత్యాల మల్లరెడ్డి ,అదిరెడ్డి,జుట్టు నగేష్, నృత బాబు, జనరల్ సెక్రటరీ అల్లెపు రజినీకాంత్, రాజేశం,బాలయ్య, నరేందర్రెడ్డి, నర్సింగం, యాదగిరి, రాజయ్య, పర్శరాములు ,శ్రీహరి,బాలమల్లు పసుల బాబు తదితరులు పాల్గొన్నారు

# వికలాంగులు పింఛన్ లేకె మాత్రమే అర్హులా?

**చెన్నారవుపేట-నేటిధాత్రి:** 2016 ఆర్పిడి చట్టం సెక్షన్ 34 ను కొన్ని ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగ నియామకాల నుండి మినయింపు ఇస్తూ వికలాంగుల సాధికారత శాఖ ఆగస్టు 18న విడుదల చేసిన గజిట్ నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలని వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ పల్లకొండ కుమాంస్వామి డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో దివ్యంగుల సమావేశంలో వి-జేఏసి రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ పల్లకొండ కుమారస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లో వికలాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం సెక్షన్ 34 పేర్కొన్నది.ఈ చట్టం దుర్వినియెగం చేయడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తుందన్నారు.ఈ పని స్వభావాన్ని బట్టి వికలాంగులకు మినహాయింపు ఇవ్వవలసి వస్తే చీఫ్ కమిషనర్ లేదా రాష్ట్ర కమిషనర్ తో సంప్రదించి నిర్ణయం చేయాలన్నారు.కానీ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా గేజిట్ నోటిఫికేషన్ విడుదల దురదృష్టకరం.వైకల్యం కలిగిన వ్యక్తులు పని చేయడానికి అనువుగా ఉండే పోస్టులను మాత్రమే గుర్తించాలని చట్టంలో ఉంటే దానికి విభిన్నంగా కేంద్ర



ప్రభుత్వం నియామకాల నుండి వికలాంగులను మినయిచాలని నిర్ణయించడం వికలాంగుల చట్టాన్ని ఉల్లంఘించడం తప్ప మరొకటి కాదన్నారు.ఇండియన్ పోలీస్ సర్వీసెస్ పరిధిలోని అన్ని కేటగిరీల నుండి,కేంద్ర పాలిత ప్రాంతాలలోని అన్ని కేటగిరీల పోస్టుల నుండి మరియు ఇండియన్ రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్ పరిధిలోని అన్ని కేటగిరీల నుండి వికలాంగులను మినహాయించాలన్న నిర్ణయం ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని చెప్పారు.ఆర్ పి డి చట్టం2016 ప్రకారం అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో దివ్యాంగులకు నాలుగు శాతం, ప్రైవేట్ రంగ సంస్థలలో ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలని చట్టం చేసిన ప్రభుత్వం సెక్షన్ 34 ద్వారా కొన్ని ప్రభుత్వ సంస్థల్లో రిజర్వేషన్లు తొలగించి దివ్యాంగులను పింఛన్ కు మాత్రమే అర్హులైనట్టు చూపుతుందన్నారుదివ్యాంగులు అన్ని రంగాల్లో అత్యున్నత ప్రతిభ కనబరుస్తునందుకు వారిని ప్రోత్సహించక పోగా వారి హక్కులను కాలరాయడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు.తొలగించిన సంస్థల్లో ఇంతకాలం దివ్యాంగులు పనిచేస్తున్నప్పటికీ ఇప్పుడు ఎందుకు పని చేయలేరో కేంద్రం ప్రభుత్వం తెలపాలన్నారు.దివ్యంగులు చేయగలిగి పనులు కంప్యూటర్ ఆపరేటర్, క్లర్క్ పోస్టులలో వారి రిజర్వేషన్లు తొలిగించడం దుర్మార్గమని,ప్రత్యామ్నాయంగా మిగిలిన సంస్థల్లో వారి రిజర్వేషన్లను 4% నుండి 10% పెంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని పల్లకొండ కుమారస్వామి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల ఫోరం డివిజన్ కన్వీనర్ రవికాంత్,శివ,రవి,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సంపత్



వేలేరు: నేటి ధాత్రి ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా తనను నియమించారని సూత్రపు సంపత్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఫోటోగ్రాఫర్ల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఫోటోగ్రాఫర్ల సంఘం అభివృద్ధి కి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తన నియమాకానికి సహకరించిన వరంగల్, కాజీపేట ఫోటోగ్రాఫర్ల సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

నేటిధాత్రి.వీణ వంక.వీణ వంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారుఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల. కొండాల్ రెడ్డి,గంగాది.



రాజిరెడ్డి, ఎండి.సాహెబ్‌హుసేన్, సంపత్ రెడ్డి, యాదగిరి, ప్రశాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## ప్రస్ఫుటంగా కనిపిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం

నేటిధాత్రి, వెల్గటూర్:ఫొటోలో ఉన్నది ప్లాస్టిక్ పైపు కాదు అది మిషన్ భగీరథ నీళ్ల పైపు. దాదాపు నాలుగేండ్ల క్రిందట వెల్గటూర్ మండలం రాజక్కపల్లి గ్రామములోని దాదాపు 100 కుటుంబాల కోసం మిషన్ భగీరథ నీళ్లు అందించుటకు అధికారులు ఈ పైపులను వేశారు. కానీ నాలుగేండ్లు గడుస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఆ పైపులను అధికారులు, ప్రజాప్రతినిధులు అలానే గాలికి వదిలేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో ఆ కుటుంబాలు నేటికీ భగీరథ నీరు తాగడం కాదు కనీసం ఇంతవరకు చూడలేదని ఆగ్రహం వ్యక్తం చెస్తున్నారు. 6 నెలల క్రితమే సర్వ సభ్య సమావేశంలో ప్రతీ గ్రామములో ఇంటింటికి నీరు అందిస్తున్నట్లు సంబంధితో అధికారులు చెప్పడం, ఆ సమావేశానికి ఆయా గ్రామాల సర్పంచులు పూర్తి స్థాయిలో హాజరు కాలేక పోవడంతో పనులు ఇప్పటికీ పెండింగులోనే ఉండడం గమనార్హం. మండలానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి గ్రామంలోనే అధికారులు, ప్రజా ప్రతినిధుల పని తీరు ఈ విధముగా ఉంటే మిగతా గ్రామాల పరిస్థితి ఇంకేవిధముగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నేటికి ఆ కుటుంబాలు దాదాపు 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన బావి నీరే తాగుతూ జీవనం వెళ్లదీస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇచ్చే భగీరథ నీరు ఇంకెప్పుడుఆకు టుం బాలకుఅందు తుందో చూడాలి మరీ .సర్పంచ్‌కు చెప్పినం .మిషన్‌భగీరథ ఏఈ.రాజక్కపల్లి



గ్రామంలో సమస్య ఉన్నటువంటిమాట వాస్తవమేననీ మిషన్ భగీరట్ ఏ ఈ వివే కానంద తెలిపారు. అయితే సమస్యనుగ్రామ పంచాయతీ నుండి కూడా పరిష్కరించుకోవచ్చని గతములోనే ఆ గ్రామ సర్పంచ్‌కుతెలిపామన్నారు. పై నుండి ప్రపోల్ రాగానే పెండింగ్ పనులు పూర్తిచేసినీళ్లు అందిస్తామన్నారు.

# నాకిరాబోయిన వెంకటేష్ కు డాక్టరేట్

శాయంపేట, నేటిధాత్రి: రసాయన శాస్త్రంలోవిద్యుత్ అయస్కాంతాల ఉపయోగాలు అనే అంశంపై పరిశోధనలు చేసి ప్రతిభ కనబరిచినాకిరాబోయిన వెంకటేష్ కు డాక్టరేట్. ఉస్మానియా యూనివర్సిటీలో రసాయన శాస్త్రంలో సిట్రిటెట్ జెల్ ఆటో కాంబినేషన్ పద్ధతి ద్వారా అరుదైన భూమిలోహాలు డోప్ చెయ్యబడ్డ మాగ్నీషియం నానో పేరెంట్ల తయారీ వాటి యొక్క విద్యుత్ అయస్కాంతాల ఉపయోగాలు అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని ఓయూ పరీక్షల విభాగానికి వెంకటేష్‌సమర్పించగా, నాకిరాబోయిన వెంకటేష్ కు డాక్టరేట్ ప్రకటించినట్లుఒక ప్రకటన ద్వారా కుటుంబీకులు తెలిపారు. వెంకటేష్ కు అంతర్జాతీయ జనరల్ లో 7 జాతీయ జనరల్ లో 4 రీసర్చ్ పబ్లికేషన్ లో ఉన్నాయని, 20 కి పైగా అంతర్జాతీయ సదస్సులో వెంకటేష్ తన పరిశోధనలను ప్రదర్శించాలని, హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిననాకిరాబోయిన పుల్లమ్మరాజయ్య దంపతుల పెద్ద కుమారుడు నాకిరాబోయిన వెంకటేష్‌పత్తిపాక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్య అభ్యసించి, ఇంటర్ డిగ్రీ వరంగల్లో పూర్తిచేసి, ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ చేసి, గత పది సంవత్సరాలుగా హైదరాబాదులోని అంబేద్కర్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తూ పిహెచ్ డి పట్టా పొందడం కళాశాల



ప్రిన్సిపాల్, తోటి అధ్యాపకులు గ్రామస్తులు తోటిమిత్రులు శభాకాంక్షలు తెలియజేశారు, రీఛార్జ్ గైడ్ గురువు పి వీర సోమయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు వెంకటేష్ తెలిపారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతివేడుకలు



**భీమదేవరపల్లి నేటిదాత్రి:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉసకోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో ఉదయం 9:00 గంటలకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉసకోయిల ప్రకాష్ చంద్ర శేఖర్ గుప్తా వెల్దండి రాజేశ్వరరావు చిట్టూరి రామచంద్రం పొన్నాల మురళి ఓద్దుల సంపత్ తాళ్ల పెల్లి సదానందం మీస మహేష్ యాదగిరి ప్రభాకర్ గొల్లపల్లి రవీందర్ యూత్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ శ్రీకాంత్ గోరే మియా తదితర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారులి

# ఘనంగా మోహర్రం వేడుకలు



**చెన్నారావుపేట-నేటిధాత్రి:** చెన్నారావుపేట మండల కేంద్రంలో మోహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు.త్యాగానికి ప్రతీక అయిన మోహర్రం పండుగను మొదటగా పాలు పొంగించి,తర్వాత ముస్లింలు అందరూ కలిసి మొక్కను నాటి,తర్వాత నాయకులతో కలిసి పీరీలు ఎత్తుకున్నారు.ఈ సందర్భంగా మండల నాయకుడు కంది కృష్ణ చైతన్య తొలిసారిగా మొక్కులను చెల్లించుకున్నారు.వరంగల్ జిల్లా జెడ్పి కో-ఆప్షన్ సభ్యుడు ఎండి.రఫీ మాట్లాడుతూ మోహర్రం పండుగను ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.అలాగే హిందూ,ముస్లింలు అనే తేడా లేకుండా గ్రామస్తులు అందరూ కలిసి మోహర్రం ఉత్సవాలను జరుపుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు ఎం.ఏ.గఫ్ఫార్,మండల మైనార్టీ అధ్యక్షుడు అయ్యు%శీ%,మండల టి.ఆర్.ఎస్.పార్టీ నాయకుడు కంది కృష్ణ చైతన్య,సర్పంచ్ కుండె మల్లయ్య,నాయకులు జున్నుతుల రాంరెడ్డి,మహేందర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,కంకల మల్లయ్య,అడుప రమేష్, ననుమాస సాయి,మైనార్టీలు మహ్మద్ అబ్దుల్ వహీద్, ముజావర్ అంకుస్,మహ్మద్ బాషు,రఫీ,వసీం, సమీర్,అక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



కరీంనగర్ జిల్లా,జమ్మికుంట, నేటిధాత్రి : మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 77వ జయంతి వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టెలి కమ్యూనికేషన్ విప్లవం, పంచాయితీ రాజ్ వ్యవస్థలను 21వ శతాబ్దానికి తీసుకెళ్లిన దార్శనికుడన్నారు. 18 సంవత్సరాలకే యువతీ యువకులకు ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. అతి చిన్న వయసులోనే ఈ దేశానికి ప్రధాన మంత్రి అయిన వ్యక్తి రాజీవ్ గాందేనని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చిన మహానీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోడం శ్రీనివాస్, కమల రామకృష్ణ, బంగా రామకృష్ణ, కళ్లెం తిరుపతిరెడ్డి, కనుమల్ల సంపత్, పెద్ది శివకుమార్, గడ్డి శ్రీనివాస్, ఎస్గుడి శ్రీధర్ రెడ్డి, మూడేళ్ల మహేందర్, చింతల్ ఐలయ్య, గుండారపు సాయికుమార్, గంగారం మహేష్, మారేపల్లి చింటూ, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వరలక్ష్మి వ్రతాలు



పాలకుర్తి:(జనగామ)నేటిధాత్రి,శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని కళ్యాణ మండపంలో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. శ్రీ సోమేశ్వర స్వామి, పార్వతి అమ్మవారికి పంచామృత అభిషేకము, ప్రత్యేక అభిషేకాలు,విశేష పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీ ప్రసన్న. సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి రామన్న, లక్ష్మన్న, డివిఆర్ శర్మ , అనిల్ కుమార్, నాగరాజు, నాగరాజు శర్మ, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# హ్యాపీ హార్మోన్స్ ను పెంచే ఆహారాలివే, తిని చూడండి, అంతా సంతోషమే

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): మానసిక సంతోషం ఉన్న ఎడల, దేనినైనా సాధించవచ్చు అన్నది పెద్దల నుండి వస్తున్న నానుడి. ఆనందం కేవలం ఒకే అంశంతో ఎన్నటికీ ముడిపడి ఉండదు. ఒక వ్యక్తి సంతోషంగా ఉన్నాడు అంటే, దాని వెనుక అనేక అంశాలు దాగి ఉంటాయి. విషయాలకు స్పందించే ఆలోచనా విధానం దగ్గర నుండి అనేక మానసిక మరియు శారీరిక ప్రభావాల కలయికలు ఒక వ్యక్తి సుఖదుఃఖాలను నిర్దేశిస్తాయి. వీటిలో కొన్ని తాత్కాలికమైనవిగా ఉంటే, కొన్ని శాశ్వతమైనవిగా ఉంటాయి. ఉదాహరణకు, మీరు ఏదైనా బహుమతిని స్వీకరించినప్పుడు తాత్కాలిక ఆనందాలకు గురైతే, ఏదైనా విజయాన్ని సాధించిన ఎడల ఆ సంతోషం శాశ్వతంగా ఉంటుంది. ఈ మానసిక మార్పులకు జీవనశైలి కూడా కారకంగా ఉంటుంది. అందులో ప్రధానంగా వ్యాయామం, ఆరోగ్యం, ఆహార ప్రణాళిక మొదలైనవి కీలకపాత్ర పోషిస్తాయి. ఈ వ్యాసంలో, మీ హ్యాపీ హార్మోన్లను ప్రేరేపించే ఆహార పదార్థాల వివరాల గురించి పొందుపరచడం జరిగినది. ప్రధానంగా మెదడులో నాలుగు రకాల హార్మోన్లు వ్యక్తి సంతోష స్థాయిలను ప్రభావితం చేస్తుంటాయి. అవి వరుసగా డోపమైన్, సెరటోనిన్, ఎండార్ఫిన్స్ మరియు ఆక్సిటోసిన్. ఇవి మెదడులో ప్రధానమైన ప్రాథమిక హాపీ హార్మోన్లుగా ఉన్నాయి. క్రమంగా వ్యక్తిని సంతోషంగా ఉంచేందుకు బాధ్యత వహిస్తాయి. ఇక్కడ ఈ నాలుగు హాపీహార్మోన్ల గురించిన క్లుప్తమైన వివరణ పొందుపరచబడింది. సెరోటోనిన్ :డిప్రెషన్ స్థాయిలను తగ్గించడంలో కీలకపాత్ర పోషించే న్యూరోట్రాన్స్మిటర్, సెరోటోనిన్. ఇది కేవలం నిరాశ స్థాయిలను తగ్గించడమే కాకుండా, ఆత్మహత్య ఆలోచనలు పెరగకుండా చూడడంలో సహాయం చేస్తుంది. డోపమైన్ :ఇది మరొక న్యూరోట్రాన్స్మిటర్.



దీనిని తరచుగా 'కెమికల్ ఆఫ్ రివార్డ్' అని కూడా పిలుస్తారు. ఉదాహరణకు, మీరు ఏదైనా లక్ష్యాన్ని సాధించినప్పుడు, లేదా ఏదైనా పనిని పూర్తిచేసినప్పుడు, లేదా ఇతరుల పట్ల దయచూపు సందర్భంలో, ఈ హార్మోన్ విడుదల జరుగుతుంది. ఎండార్ఫిన్లు :వీటిని ఓపియాయిడ్ న్యూరోపెప్టైడ్స్ అని వ్యవహరించడం జరుగుతుంది. మరియు ఇవి శారీరిక నొప్పిని ఎదుర్కొనేందుకు సహాయం చేయడానికి కేంద్ర నాడీ వ్యవస్థ ద్వారా ఉత్పత్తి చేయబడతాయి. ఆక్సిటోసిన్ :ఈ హార్మోన్ డోపమైన్ మరియు సెరోటోనిన్లను ప్రేరేపిస్తుంది, క్రమంగా ఆందోళనలను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. హ్యాపీ హార్మోన్లను ప్రేరేపించే ఆహార పదార్థాలు :1. డార్క్ చాక్లెట్ :డార్క్ చాక్లెట్లు అనామ్లజనకాలతో పూర్తిగా నిండి ఉంటాయి. డార్క్ చాక్లెట్లోని %చీ%-అసిలెథనోలమైన్, మరియు కొన్ని ఇతర రసాయనాల సమూహం మూలంగా, ఎండార్ఫిన్స్ విడుదల జరిగి, క్రమంగా మెదడుని ఉద్దీపన గావించి, మీ మానసికస్థితిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. డార్క్ చాక్లెట్ తీసుకున్న క్షణంలో మిక్కిలి సుఖభ్రాంతి అనుభూతిని పొందడానికి కారణం ఇదే. దీనికి తోడు, డార్క్ చాక్లెట్, రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు, గుండె ఆరోగ్యాన్ని, మెదడు ఆలోచనా పనితీరును కూడా ప్రోత్సహిస్తుంది.

2. అవోకాడో :అవోకాడోలో ఆరోగ్యకర ఒమేగా -3 కొవ్వు ఆమ్లాల నిక్షేపాలు ఉంటాయి, ఇవి మెదడు ఆరోగ్యాన్ని పెంచడంతో పాటు, మానసిక స్థాయిల నియంత్రణను సైతం కలిగి ఉంటుంది. అవకాడోలోని విటమిన్ %దీ%3, సెరెటోనిన్ స్థాయిల పెరుగుదలలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. క్రమంగా మీ మొత్తం శారీరిక,

మానసిక ఆరోగ్యాన్ని సానుకూలంగా ప్రభావితం చేయగలిగినదిగా ఉంటుంది. 3. చెర్రీ టమోటా :చెర్రీ టమోటాలు లేదా సాధారణ టమోటాలలో ఒకేరకమైన పోషకాల నిక్షేపాలు ఉంటాయి ఇంచుమించుగా. లైకోపీన్ యొక్క అద్భుతమైన మూలంగా ఉన్న ఈ టమోటాలు, మీ మెదడును రక్షించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. డిప్రెషన్ స్థాయిలను తగ్గించడంలో అత్యంత ప్రభావశీలిగా చెప్పబడింది. డిప్రెషన్ స్థాయిలను పెంచే ప్రో-ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలను తగ్గించడంలో లైకోపీన్ ఎంతగానో దోహదం చేస్తుంది. 4. విత్తనాలు మరియు తృణధాన్యాలు :తృణ ధాన్యాలు, %దీ% విటమిన్లు, ఆరోగ్యకర ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, మెగ్నీషియం మరియు జింక్ సమ్మేళనాలతో నిండి ఉంటాయి. ఇవి ఒత్తిడి కారక హార్మోన్ అయిన కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. అక్రోట్లు, బాదం మరియు గుమ్మడి విత్తనాలు, పొద్దుతిరుగుడు వంటి విత్తనాలు ఎండార్ఫిన్స్ స్థాయిల ఉత్పత్తిని ప్రేరేపించేవిలా ఉంటాయి. ఈ ఎండార్ఫిన్స్ క్రమంగా రక్త ప్రసరణ ద్వారా శరీరమంతా ప్రవహించి, ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తూ సుఖభ్రాంతికి లోనుచేస్తుంది. 5. పాలు :ట్రిప్టోఫాన్ అని పిలబడే సమ్మేళనాల ఉనికి కారణంగా, మానసిక స్థాయిలను క్రమబద్ధీకరించగలిగే లక్షణాలు పాలలో ఉంటాయి. ఈ ట్రిప్టోఫాన్లు నెమ్మదిగా సెరటోనిన్ వలె రూపాంతరం చెందుతున్న కారణంగా ఇది సాధ్యమవుతుంది. పాలలో ఉండే లాక్టీయమ్ అని పిలువబడే ప్రోటీన్, శరీరాన్ని ప్రశాంతంగా ఉండునట్లు చేయడంలో కీలకపాత్ర పోషిస్తుంది. 6. హ్యాపీ హార్మోన్లను ప్రేరేపించే ఇతర మార్గాలు :- హాపీ హార్మోన్లను విడుదల చేయడానికి మరొక ఉత్తమ మార్గం "నవ్వడం". నవ్వడం వలన హాపీ హార్మోన్లు విడుదల కాబడి, శారీరిక సమస్యలకు స్వాంతన కలిగిస్తుంది.- దైనందిక ప్రణాళికలో భాగంగా 20నిముషాల పాటు వ్యాయామం చేయడం ద్వారా మెదడులో డోపమైన్, సెరటోనిన్ వంటి హాపీ హార్మోన్ల విడుదల జరుగుతుంది.- మూడవ ఉత్తమపద్ధతిగా మసాజ్ ఉంటుంది. ఇది భాదను పెంచే కార్టిసాల్ స్థాయిని 31 శాతం వరకు తగ్గించి, సెరటోనిన్ మరియు డోపమైన్ స్థాయిలను 28శాతం మరియు 31 శాతంగా పెంచగలదని పరిశోధకుల అభిప్రాయం.- ధ్యానం కూడా 65 శాతం డోపమైన్ స్థాయిలను పెంచగలదని కొన్ని అధ్యయనాల నివేదిక.

## కొబ్బరినూనెతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం

హైదరాబాద్, (ఎ.ఎం.ఎన్): దక్షిణ భారతదేశంలోని వంటకాల్లో ముఖ్యంగా వాడే నూనె కొబ్బరినూనె. కేరళ రాష్ట్రంలో కొబ్బరినూనె వంటకాలు ఎక్కువగా ఉంటాయి. కేరళ తరువాత శ్రీలంక, ఇండోనేషియా సహా మరికొన్ని ఆసియా దేశాల్లోనూ వంటల్లో కొబ్బరి నూనె బాగా వినియోగిస్తారు. ఐతే..



ఈ నూనెలో సాచురేటెడ్ ఫ్యాట్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఆరోగ్యానికి హానికరం అన్నది హార్వర్డ్ ప్రొఫెసర్, ప్రముఖ ఎపిడిమియాలజిస్ట్ కెరిన్ మిషెల్స్ చెప్తున్న మాట. సాధరణంగా ప్రతి నూనెలోనూ ఈ తరహా గాఢత ఎక్కువగా ఉండే కొవ్వు ఉంటుంది. వేరుసెనగ నూనె, చీజ్ ఇలా మనం తినే చాలా వాటిల్లో సాచురేటెడ్ ఫ్యాట్ ఎక్కువే. దీనివల్ల శరీరంలో బ్యాడ్ కొలెస్టరాల్ పెరుగుతుందని, దీనివల్ల కొవ్వు పేరుకుపోయి రక్తనాళాలు మూసుకుపోతాయని తద్వారా.. గుండె జబ్బులు వచ్చే ఆస్కారం ఉందంటున్నారు. సాధారణ వంటనూనెలు కాకుండా కొబ్బరినూనె ఆయిల్ తింటే పాయిజన్ తిన్నట్టేనని అయన అంటున్నారు.

## చికెన్ టిక్కా. తిందాం ఏంచక్కా..!



హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): మాంసాహార వంటకాలు ఎన్ని ఉన్నా. చికెన్ అంటేనే ఎక్కువమంది మక్కువ చూపుతారు. చికెన్ వంటకాల్లో చాలా సులభంగా వండుకునే వాటిల్లో చికెన్ టిక్కా ఒకటి. నూనె అవసరం లేకుండానే దీన్ని వండుకోవచ్చు. చాలా తేలిగ్గా జీర్ణమయ్యే చికెన్ టిక్కా తయారీపై ఓ లుక్కేద్దాం..కావాల్సిన పదార్థాలు:ఎముకల్లేని చికెన్ ముక్కలు - అరకేజీ,కారం -ెంచా,మిరియాలపొడి - అరచెంచా,గరంమసాలా - అరచెంచా,పసుపు - పావుచెంచా,ఉప్పు - రుచికి తగినంత,ధనియాలపొడి - అరచెంచా, .కసూరీమేథీ - ముప్పావుచెంచా, .బిర్యానీ మసాలా - అరచెంచా, . సెనగపిండి - ఒకటిన్నర టేబుల్ స్పూను , .నిమ్మరసం - టేబుల్ స్పూను, .పెరుగు - కప్పు. . తయారీ విధానం: .మొదటగా 'చికెన్ టిక్కా' తయారీకి కావాల్సిన పదార్థాలను సిద్ధం చేసుకోవాలి. ఓ గిన్నెలో చికెన్ తీసుకొని. నిమ్మరసం కలిపి పెట్టుకోవాలి. తర్వాత ఈ మిశ్రమానికి సెనగపిండి, కారం, పసుపు, మిరియాలపొడి, గరం మసాల పొడి, బిర్యానీ మసాల, రుచికి తగినంత ఉప్పు, మిగిలిన ఇతర పదార్థాలను కలపాలి. చివరగా ఈ మిశ్రమానికి పెరుగు కలిపి అరగంట నుంచి గంట వరకు ఫ్రిజ్ లో ఉంచాలి. తర్వాత బయటకు తీసి చికెన్ ముక్కలను ఇనుప చువ్వలకు గుచ్చుకొని. నిప్పులమీద కాల్చాలి. అన్ని వైపులా కాలేలా. చువ్వలను తిప్పుతూ ఉండాలి. అవసరమైతే కాల్చే సమయంలో ముక్కలపై బటర్ కానీ, కొద్దిగా ఆయిల్ గాని వేసుకొని కాల్చుకోవచ్చు. వీటిని పుదీనా పెరుగు పచ్చడితో తింటే మంచి రుచిగా ఉంటుంది. సులభంగా కూడా జీర్ణమవుతుంది.

## జుట్టు ఆరకుండానే..!

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): చాలామంది వారానికి రెండుమూడుసార్లు తలస్నానం చేస్తుంటారు. ఇలా చేయడం వలన జుట్టు పొడిబారినట్లవుతుంది. దీంతో వెంట్రుకలు ఎక్కువగా రాలుతాయి.



అందుకే తలస్నానం చేసిన తరువాత ఈ కింది జాగ్రత్తలు పాటిస్తే మంచి ఫలితాలు పొందవచ్చు. - తలస్నానం చేసిన తరువాత టవల్తో జుట్టును బాగా తుడుచుకోవాలి.

తరువాత జుట్టుకు కండీషనర్ వాడాలి. దీంతో జుట్టు పొడిబారకుండా కాంతివంతంగా మారుతుంది. - తడిజుట్టును దువ్వెనతో దువ్వడం వలన వెంట్రుకలు అధికంగా రాలిపోతాయి. తలస్నానం చేసిన తరువాత వేళ్లతోనే చిక్కుల్ని తీసుకుంటే జుట్టు రాలే సమస్యలు తగ్గుముఖం పడుతాయి. - కొంతమంది తలస్నానం చేసిన తరువాత హెయిర్ డ్రైయర్ వాడుతుంటారు. ఈ హెయిర్ డ్రైయర్ వాడడం వలన చుండ్రు ఎక్కువగా వస్తుంది. దాంతో వెంట్రుకలు ఎక్కువగా రాలిపోతాయి. - తడిగా ఉన్న జుట్టును ఆరకుండానే కొంతమంది బ్యాండ్లు, క్లిప్పులు వేస్తుంటారు. బ్యాండ్లు వేసుకోవడం వలన జుట్టును పెళుసుగా చేసి వెంట్రుకలపై ప్రభావం చూపుతాయి. తద్వారా చుండ్రుతో పాటు జుట్టు రాలే సమస్యలు అధికమవుతాయి.

## చక్కెర సెన్సర్ వ్యాధులను నిరోధిస్తుంది

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): చక్కెర ఆధారంగా పనిచేసే, శరీరంలో అమర్చదగిన ఒక సెన్సర్ను అమెరికాలోని వాషింగ్టన్ వర్సిటీ శాస్త్రవేత్తలు తయా రు చేశారు.

ఇది శరీరంలోని జీవ సంకేతాలను పర్యవేక్షించి మధుమేహం వంటి వ్యాధులను గుర్తిస్తుంది. దీంతో వ్యాధులు రాకుండా నిరోధించవచ్చని భారత సంతతికి చెందిన శుభాన్షు గుప్తా నేతృత్వంలోని పరిశోధకుల బృందం వెల్లడించింది. జీవ ఇంధన కణజాలంతో ఈ సెన్సర్ తయారు చేశారు. చర్మం కింద తయారయ్యే గ్లూకోజ్ ఆధారంగా ఈ సెన్సర్ పని చేస్తుంది.

## సరైనది ఎంచుకోండి

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): తల్లిదండ్రులు తమ పిల్లలకు అన్ని రకాలుగా మంచి చేయాలనుకుంటున్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా కాపాడుకుంటారు. ముఖ్యంగా పిల్లల పోషణ గురించి మరిన్ని జాగ్రత్తలు తీసుకంటారు. సరైన సమయానికి సరైన ఆహారం అందిస్తారు. అయితే ప్రస్తుతం భార్యా భర్తలు ఇద్దరూ సంపాదిస్తే కానీ కుటుంబం గడవని పరిస్థితి. దాంతో తమ పిల్లలను చాలా మంది డే కేర్ సెంటర్లో వదలిపెడుతున్నారు. అలాంటప్పుడు పిల్లలు ఎక్కువ సమయంపాటు డేకేర్లో గడుపుతుంటారు. అలా ఉండే వారి పిల్లలకు సరైన ఆహారం అందుతుందో, లేదో తెలుసుకోవడం నిరంతరం పర్యవేక్షించడం కష్టమవుతుంది. అందుకే మీ పిల్లలకు డేకేర్లో సరైన పోషక, ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందో లేదో తెలుసుకోవడానికి ఈ జాగ్రత్తలు తీసుకోండి.స రైనడేకేర్ ఎంచుకోవడానికి తల్లిదండ్రులు స్థలం, సిబ్బంది, భద్రత వంటి కీలకమైన అంశాలను పరిశీలించాలి. పరిశీలించాల్సిన జాబితాలో ఆహార పదార్థాలను కూడా చేర్చుకోవాలని గుర్తుంచుకోండి. డేకేర్లో పిల్లలకు పెట్టే ఆహారం గురించి తెలుసుకోవడం మాత్రమే కాకుండా ఎంత శుభ్రంగా పెడతారో కూడా తెలుసుకోవడం ముఖ్యం. కొన్ని డేకేర్ ససెంటర్లలో మెనులు ఉంటాయి. మరికొంతమంది పిల్లలకు సమయానుకూలంగా పెడుతున్న ఆహార పదార్థాలు, పిల్లలు తింటున్న పరిమాణం గురించి తల్లిదండ్రులకు టెక్స్ట్ సందేశం పంపుతారు. తరగతిలో పిల్లల సంఖ్య, బోధనా శైలి వంటి ఇతర అంశాలు కూడా ముఖ్యం కనుక సాధ్యమైనంత సమయం ఆహారం గురించే ఎక్కువగా చర్చించాలని గుర్తుంచుకోండి.పరిశీలించాల్సిన అంశాలువారు తయారు చేసిన మెను లేదా ఆహార ప్రణాళికలో తాజా పండ్లు, కాయగూరలు, తృణధాన్యాలు, రోటీ, ఆరోగ్యవంతమైన చిరుతిళు (తక్కువ నూనె లేదా నూనె లేకుండా, చక్కెర, ఉప్పు) గుడ్లు, బీన్స్, పప్పులు, పెరుగు, నీరు ఉన్నాయో లేదో చూసుకోవాలి. అలాగే పండ్ల



రసాలు, కేక్లు, కుక్కీలు వంటి స్వీట్లు,తినడానికి సిద్ధంగా ఉన్న మీల్స్, పిజ్జా, ఇన్స్టాంట్ నూడుల్స్ మొదలైన ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు బటర్, ఛీజ్ పూసినవి మొదలైన ఎక్కువగా కొవ్వు ఉండే ఆహార పదార్థాలు లేకుండా చూసుకోవాలి.తెలుసుకుంటూ ఉండండిఎప్పటికప్పుడు మెనులో మార్పులు గురించి మీరు తెలుసుకుంటూ ఉండాలి. ఆహారం తాజాగా ఉంటుందో లేదో తరచూ విచారిస్తూ ఉండాలి. డైట్లో తగిన మోతాదులో పండ్లు, కాయగూరలు పెడుతున్నారో లేదో తెలుసుకోవాలి. వండిన ఆహారం అయితే ఆహారంలో ఉపయోగిస్తున్న ఉప్పు, నూనె శాతాలను తెలుసుకోవాలి. స్కూల్లో దీని గురించి ఎటువంటి రికార్డ్ లేకపోతే మీరు మెనులో మార్పులు ఉన్నప్పుడు మీ పిల్లలు ఎంత మోతాదులో తింటున్నారు, ఒక వేళ తగ్గితే ఎందుకు తగ్గిందో తెలుసుకుంటూ ఉండాలి.

ప్రశ్నలు అడగండిమీ పిల్లల ఆహార అభిరుచులు గురించి డేకేర్ నుండి సమాచారం అందుతున్నప్పటికీ మీ పిల్లలు ఏమి, ఎంత తిన్నారో అనే వాటిని మళ్లీ అడిగి తెలుసుకోండి. రోజంతా మీ పిల్లలకు ఎలా గడుపుతున్నారు, ఏమి చేస్తున్నారు, వేటిని ఇష్టపడడం లేదు వంటి ప్రశ్నలు కూడా అడగవచ్చు.ప్రత్యేక అవసరాలను తెలియజేయండిమీ పిల్లలకు అలెర్జీలు ఉన్నా, నిర్దిష్ట రకం ఆహారం అవసరమైనా ముందుగానే ఈ విషయాలను నిర్వాహకులకు తెలియజేయాలి. ఎప్పటికప్పుడు రిమైండ్ చేస్తూ ఉండాలి. మీ పిల్లల కోసం మాత్రమే ప్రత్యేకంగా ఆహారం తయారు చేయడం డేకేర్ సిబ్బందికి కష్టంగా ఉండవచ్చు. కనుక మీరు మీ పిల్లలకు ఇంటి నుండే ఆహారం పంపడానికి, దానిని సిబ్బంది నిల్వ చేయడానికి అవకాశం ఉందేమోనని తెలుసుకోండి. డేకేర్ సిబ్బందితో తరచూ చర్చిస్తూ, ఎల్లప్పుడూ అక్కడ జరుగుతున్న విషయాలను తెలుసుకుంటూ ఉండటం కీలకం. మీకు ఏమైనా ఇబ్బందిగా అనిపించినా, మీ పిల్లలకు ఏమైనా ప్రత్యేక అవసరాలు కావాలనుకుంటే వాటికి తగిన డేకేర్ ఎంచుకోవాలి.

## నిమ్మరసం కలిపిన నీటితో..

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): మార్కెట్లలో తెచ్చుకున్న కూరగాయలు, పండ్లను నీటిలో అలా ఇలా కడిగేసి వాడేస్తున్నారా? అయితే ఇకపై అలా చేయకండి. దీనివల్ల పండ్లు తిన్న ఫలితం పొందకపోగా మరిన్ని అనారోగ్య సమస్యలు దరిచేరే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం కాయలు త్వరగా పండాలని ఏవేవో రసాయనాలు విపరీతంగా వాడేస్తున్నారు. అందుకే మార్కెట్లో నుంచి తెచ్చిన కూరగాయలు, పండ్లను నిమ్మరసం కలిపిన నీటితో కడగాలని వైద్యులు సూచిస్తున్నారు. వెనిగర్ అందుబాటులో ఉంటే ఉప్పునీళ్లకు బదులుగా దీన్ని వాడుకోవచ్చు. 
ఒక పెద్ద పాత్రలో నాలుగు వంతుల నీళ్లూ, ఒక వంతు వెనిగర్ కలపాలి. ఈ మిశ్రమంలో అరగంట సేపు పండ్లూ, కూరగాయల్ని ఉంచాలి. వెనిగర్ లేని పక్షంలో నిమ్మరసం కలిపిన నీటితో పండ్లు, కూరగాయలను కడగటం ద్వారా రసాయనాలు సులువుగా పోతాయి. 
కొన్ని నీళ్లను వేడిచేసి అందులో రెండు చెంచాల ఉప్పు కలపాలి. నీళ్లు చల్లారాక అందులో అరగంట నుంచి గంటసేపు పండ్లూ, కూరగాయల్ని ఉంచాలి. ఆ తరువాత కుళాయి నీళ్లకింద ఓసారి కడిగితే సరిపోతుంది. ఇలా చేస్తే పండ్లు, కూరగాయలపై వుండే రసాయనాలు సులభంగా తొలగిపోతాయని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.



## ఆరోగ్యకరమైన నూడుల్స్ - శేవలు

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్) ఈ మధ్య టీవీ యాడ్స్ లో ఆటా నూడుల్స్, వీట్ నూడుల్స్ అని వస్తున్నాయి చూసారా! ఇవి ఆరోగ్యానికి చాలా మంచిది అని సినిమా తారలతో చెప్పిస్తున్నారు. ఆరోగ్యం అంటే ఎవరు మాత్రం వెనుకడుగు వేస్తారు చెప్పండి. ఇప్పుడు మార్కెట్లో విరివిగా అమ్ముడవుతున్న విస్తృతంగా ఉపయోగించబడుతున్న నూడుల్స్ మైదాపిండితో తయారు చేస్తారు. అవి ఎక్కువగా తింటే ఆరోగ్యానికి మంచిది కాదని డాక్టర్లే అంటున్నారు. అంతేకాదు, తాజాగా మ్యాగీ నూడిల్సలో సీసం శాతం ఉండాల్సిన దానికన్నా ఎక్కువ మోతాదులో ఉందని కేసు కూడా నమోదమయింది. కాని కొన్నేళ్ల క్రిందట ఇవే నూడుల్స్ లేదా సేమియాని మేలురకపు గోధుమలను మర ఆడించి ఆ పిండితో ప్రతీ ఇంట్లో తయారయ్యేవని ఎంతమందికి తెలుసు? వాటిని సేవలు లేదా శేవలు అని అనేవారు. అవే పెద్ద పెద్ద మిషన్లలో తయారు చేసి అందమైన ప్యాకింగులతో ఆకర్షణీయంగా సేమియా, నూడుల్స్ అని అమ్ముతున్నారు.

మీకు తెలియనిది కాదు, ఇప్పుడు ఎండాకాలం సెలవులు వస్తున్నాయంటే చేసేదేముంటుంది.. పిల్లలకు ఆ కోచింగూ, ఈ కోచింగూ లేదా స్పెషల్ క్లాసులు... వాళ్లను పట్టుకుని తిప్పుతూ, తిరుగుతూ హైరానాపడే తల్లిదండ్రులు. కాని ఈ కంప్యూటర్లు, టీవీలు, ఆటలు ఏవీ లేని కాలంలో అమ్మలకు, పిల్లలకు వేసవి సెలవులనగానే ఎన్ని పనులో... ఎండలు ముదురుతున్నాయనగానే ఏడాది కాలానికి సరుకులు తెచ్చి నిలవ చేసుకోవడం, పచ్చళ్లు, వడియాలు, వొరుగులు పెట్టుకోవడం ప్రతీ ఇంటా సర్వసాధారణంగా ఉండేది. అప్పుడు సూపర్ మార్కెట్లు లేవు మరి. ఎవరికివాళ్లు ఇంట్లో చేసుకోవాల్సిందే లేదా పనివాళ్లను పెట్టి చేయించుకోక తప్పేది కాదు. ఏడాది కోసం ఒకేసారి బియ్యం, పప్పులు, చింతపండు తెచ్చి జాగ్రత్తగా నిలవ చేసుకోవడం, మిరపకాయలు తెచ్చి ఎండబెట్టి పొడిగొట్టించడం, పసుపు తెచ్చి కడిగి ఎండబెట్టి గిర్నీలో లేదా ఇంట్లోనే తిరగలితో పొడి చేసుకోవడం తప్పనిసరి. ఆవకాయ పని ఉండనే ఉంది.. వీటన్నింటితో పాటు మరో ముఖ్యమైన వస్తువు ఉంది. టిఫిన్లు చేసుకోవడానికి సేవలు/శేవలు. వేసవిఎండల్లో వీటిని చేసి పెట్టుకుంటే సంవత్సరమంతా పనికొస్తుంది. వీటినే ఇప్పుడు సేమియా లేదా నూడుల్స్ అంటున్నారు.ఇప్పుడంటే చాలా కంపెనీలు తయారుచేసిన సేమియా, నూడుల్స్ విరివిగా అందుబాటులో ఉంటున్నాయి ఆ కాలంలో అంటే ముప్పై , నలభై ఏళ్ల క్రితం ఈ సేమ్యా అంతగా లభించేది కాదు. దాదాపుగా అందరూ ఇంట్లో తయారుచేసుకుని ఎర్రటి ఎండల్లో రెండు మూడు రోజులు బాగా ఎండబెట్టుకుని డబ్బాల్లో నిలవ చేసుకునేవారు. మంచి షర్బతీ గోధుమలను తెచ్చి శుభ్రం చేసుకుని కాస్త ఎండబెట్టి గిర్నీలో పట్టిచ్చి జల్లెడ పట్టాలి. ఈ పిండికి తగినన్ని నీళ్లు చేర్చి చపాతీ పిండిలా కలుపుకోవాలి. చిన్నచిన్న ఉండలుగా చేసుకొని, చేతితో ఒత్తుతూ సన్నగా పొడవుగా సేమ్యా మాదిరిగా చేయాలి. వీటిని రెండు, మూడు రోజులు ఎండబెట్టాలి. ఈ శేవలు చేయడానికి ప్రత్యేకమైన మిషన్ ఉంటుంది. ఇది మార్కెట్లో దొరుకుతుంది. ఈ మిషన్ను చేత్తోనే తిప్పాలి. దీనికి పొడవాటి కర్రముక్క పెట్టి స్టూలు లేదా కుర్చీని తిరగేసి బిగించేవారు. సెలవుల్లో ఇంట్లో ఉన్న పిల్లలను కూర్చోబెట్టి తిప్పించి ఆ శేవలను ఎర్రటి ఎండలో చాపల మీద వేసి రెండు మూడు రోజులు బాగా ఎండబెట్టి డబ్బాల్లో వేసి పెడితే ఏడాదంతా నిలువ ఉంటాయి. ఈ శేవలు సన్నగా, కాస్త లావుగా కూడా చేసుకునేవారు. వీటితోనే ఉప్మా చేసుకునేవారు. కూరగాయలు లేదా మటన్ కీమా వేసి కూడా స్పెషల్ టిఫిన్ తయారు చేసుకునేవాళ్లు. అప్పుడప్పుడు స్కూలునుండి పిల్లలు రాగానే ఆకలి అంటారు.. కాస్త లావుగా ఉన్నశేవలు ఉడికించి పాలు, పంచదార, కాస్త యాలకుల పొడి వేసిస్తే పిల్లలు చాలా ఇష్టంగా తినేవాళ్లు. ఇప్పటికీ ప్రతి వినాయక చవితికి మిషనుతో కాకున్నా చేత్తోనైనా గోధుమపిండితో ఇంట్లో ఈ శేవలు చేసి బెల్లం, నెయ్యి, యాలకులపొడి వేసి ఉడికించి ప్రసాదంగా తయారు చేయడం తెలంగాణ ప్రాంతంలో ఆనవాయితీగా వస్తోంది. మేలురకపు గోధుమపిండితో చేసిన సేమ్యా/ శేవలు కాలంతోపాటు పేరు మార్చుకుని నూడుల్స్ గా ప్రసిద్ధి పొందాయి. ఆ కాలంలో అంటే కొన్నేళ్ల క్రింద ఇన్ని అనారోగ్యాలు, రోగాలు, ఆసుపత్రులు లేవు. నాణ్యమైన ఆహారపు దినుసులు, వంటకాలు, కూరగాయల వల్ల దాదాపు అందరూ ఆరోగ్యంగానే ఉండేవారు. కాని కొత్త కొత్త ఆవిష్కరణలు, ఉత్పత్తులు, రెడీమేడ్ దినుసులు, ఫాస్ట్ఫుడ్ అంటూ వండినవి కూడా సులువుగా లభించడంతో ఎటువంటి శారీరక శ్రమ లేకుండా పోయింది. మార్కెట్లో ప్రకటనల మాయాజాలంలో చిక్కి తమ ఆరోగ్యాలను, పిల్లల ఆహారపు అలవాట్లను కూడా పాడు చేసుకుంటున్నారు. అప్పుడప్పుడు ఇలా కొన్ని తినుబండారాలు, వస్తువులు ఆరోగ్యానికి మంచిది తప్పకుండా వాడండి అనగానే ఆశపడిపోయి ధర ఎక్కువైనా కొనేస్తుంటారు. కాని కాస్త శ్రమ తీసుకుంటే ఇంట్లోనే ఎంతో శుభ్రంగా పోషకాలతో కూడిన ఆహారాన్ని తయారు చేసుకోవచ్చని అర్థం చేసుకోరు. అర్థం చేసుకున్నా పాటించలేరేమో.శేవలతో పాయసంకావలసిన పదార్థాలు: శేవలు - 200గ్రా, బెల్లం తురుము - 250గ్రా, నెయ్యి - నాలుగు టీ స్పూన్లు, గసగసాలు - టీ స్పూను, యాలకుల పొడి - టీ స్పూను, పాలు- కప్పు, కొబ్బరి తురుము - కొద్దిగా,తయారీ: ఒక గిన్నెలో బాగా ఎండిన శేవలు, తగినన్ని నీళ్లు పోసి శేవలను ఉడికించాలి. బెల్లం తురుము, పాలు, నెయ్యి వేసి నెమ్మదిగా కలపాలి. బాగా ఉడికిన తర్వాత యాలకుల పొడి, గసగసాలు వేయాలి. కొబ్బరి తురుముతో గార్నిష్ చేసి దించేయాలి. వేడివేడి శేవల పాయసం రెడీ.పాల తాలికలుకావలసిన పదార్థాలు: గోధుమ పిండి - అర కప్పు, నీళ్లు - సరిపడా, బెల్లం - ఒక కప్పు, యాలకుల పొడి - అర స్పూను, జీడిపప్పు, బాదంపప్పు, కిస్మిస్ - ఒక్కో స్పూను చొప్పున, నెయ్యి - ఒక టేబుల్ స్పూను.తయారీ: ముందుగా గోధుమపిండిని నీళ్లతో చపాతీపిండిలా కలుపుకోవాలి. పిండిని చేత్తో సన్నగా సేమియాల్లా చేసుకోవాలి. వీటిని తాలికలు అంటారు.ఒక గిన్నెలో రెండు కప్పుల నీళ్లు మరిగించి తయారు చేసుకున్న తాలికలు అందులో వేసి ఉడికించాలి.


www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

